

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV

STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 329 | ఎడిటర్ : బరిగెల శివ | ఆదివారం 26, అక్టోబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# విద్య నిర్వీర్యం.. వైద్యం నిర్బంధం !





డాక్టర్ బరిగెల శివ


జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

- బిజెపి దేశంలో మతపిచ్చిని రేపడం తప్ప చేసింది ఏమీ లేదు
- కాంగ్రెస్ పార్టీ మోసాలు తప్ప అభివృద్ధి చేసింది ఏమీ లేదు
- విశ్వవిద్యాలయాల్లో వీసీ లందరూ ముఖ్యమంత్రి కన్నా ఎక్కువ ఫీలవుతున్నారు
- కస్తూర్బా గురుకులాలు నిధులు లేక అల్లాడుతున్నాయి
- వైద్యం మొత్తం హైదరాబాద్కే పరిమితమా
- గతంలో కన్నా మెరుగు చేస్తామని హామీ ఇచ్చి ముంచేంత పని చేస్తున్నారు
- మంత్రులు ప్రజా ప్రతినిధులు సంపాదించుకుంటున్న పైసలను లెక్క పెట్టుకుంటున్నారా !
- విశ్వవిద్యాలయాల్లో విద్యకు బదులు ఆర్ఎస్ఎస్ శాఖలు అభివృద్ధి చెందుతున్నాయి : డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :**

దేశవ్యాప్తంగా విద్య వైద్యం కుంటుబడి పోతుందని డాక్టర్ బరిగెల శివ ఆవేదన వ్యక్తం చేశారు.దేశంలో అనుసరించబడుతున్న విద్య వైద్యం నిర్బంధాలను అన్ని రాష్ట్రాలు సజావుగా చక్కగా పాటిస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.తెలంగాణ రాష్ట్ర విషయానికి వస్తే కస్తూర్బా,గురుకులాలు ప్రభుత్వ పాఠశాలలు పూర్తిగా నిర్వీర్యమైపోయే పరిస్థితిలోనికి వచ్చాయని మరోవైపు నిధులు లేక అల్లాడుతున్నాయని దీనిపై ప్రజా ప్రతినిధులు మంత్రులు ఏమాత్రం స్పందించలేకపోవడం మొద్దు బారినతనంగా భావించాలన్నారు.రాష్ట్రవ్యాప్తంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం కోసం ప్రతీ నియోజకవర్గానికి ఒకటి కేటాయిస్తూ ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను విడుదల చేసి స్థల సేకరణ నిధుల కూర్పుకు సహకరిస్తుండగా వందలేసి వేలేసి కోట్ల రూపాయలను దుబారాగా ఖర్చు కోసం ప్రయత్నించడం మినహాయిస్తే వాటి వల్ల ఉపయోగం ఏమిటో అవి

- మిగతా 2లో..



# యూపీలో దారుణం..

- జర్నలిస్టును 24 పోట్లు పొడిచి చంపిన నిందితులు
- ప్రయాగ్‌రాజ్‌లో జర్నలిస్టు దారుణ హత్య
- లక్ష్మీ నారాయణ్ సింగ్‌ను కత్తులతో పొడిచి చంపిన దుండగులు
- పాత వివాదమే హత్యకు కారణమని పోలీసుల ప్రాథమిక నిర్ధారణ
- విశాల్ అనే నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు
- పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం ముమ్మర గాలింపు




2

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ం దారుణం చోటుచేసుకుంది. లక్ష్మీ నారాయణ్ సింగ్ అలియాస్ పప్పు సింగ్ (54) అనే జర్నలిస్టును దుండగులు అత్యంత కిరాతకంగా నరికి చంపారు.

## అంబేద్కర్ విగ్రహం దగ్గర తేల్చుకుందాం..

# హరీశ్‌కు అడ్లూరి సవాల్

- కేబినెట్‌ను దండుపాళ్యం బ్యాచ్ అనడంపై మంత్రి అడ్లూరి ఫైర్
- హరీశ్ రావుకు బహిరంగ చర్చకు సవాల్ విసిరిన మంత్రి
- పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమన్న అడ్లూరి

5

రాష్ట్ర కేబినెట్ సమావేశంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన 'దండుపాళ్యం బ్యాచ్' వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ హరీశ్ రావుకు ఆయన సవాల్ విసిరారు. - జై భీమ్ న్యూస్, సిద్దిపేట





2

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

- సెల్ ఫోన్ దొంగలపై కాల్పులు జరిపిన డీసీపీ చైతన్య
- హైదరాబాద్ చాదర్‌ఘాట్‌లో కాల్పుల కలకలం
- డీసీపీపై కత్తితో దాడికి యత్నించిన సెల్ ఫోన్ దొంగ
- ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపిన డీసీపీ
- దొంగలకు గాయాలు... ఆసుపత్రికి తరలింపు

## కర్నూలు బస్సు ప్రమాదంలో

# వీడిన మిస్టరీ

- బైక్ వెనుక కూర్చున్న ఎర్రిస్వామి అనే యువకుడ్ని ప్రశ్నించిన పోలీసులు
- బైక్‌ను బస్సు ఢీకొట్టలేదని తేలిన వైనం
- ముందుగా బైక్ స్కిడ్ అయి డివైడర్‌ను ఢీకొట్టిందని నిర్ధారణ
- కిందపడిన బైక్‌ను బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగాయి
- ప్రమాదంలో 19 మంది మృతి చెందినట్లు హోంమంత్రి ప్రకటన



2

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# విద్య నిర్వీర్యం వైద్యం నిర్బంధం

మొదటి పేజీ తరువాయి

ఎప్పటి వరకు పూర్తయ్యేనో ఎవరి లబ్ధి కోసం ఈ నిర్ణయాన్ని అమలు పరుస్తున్నారో ప్రభుత్వం తెలియజేయాలన్నారు.పాఠశాల మొదలుకొని కస్తూర్బా గురుకులాలను పూర్తిగా నిర్వీర్యం చేస్తూ పేదవాళ్లకు విద్యను దూరం చేయాలనే కుట్రపూరితమైన మనస్తత్వాన్ని ప్రదర్శిస్తూ ప్రభుత్వం రహస్య రాజకీయాలను బలపరుస్తుందని అన్నారు.ఒకవైపు ప్రభుత్వ బడులలో విద్యార్థులు తగ్గిపోతూ ప్రభుత్వ బడులు మూతపడుతుండగా ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం అంటూ ప్రభుత్వం విద్యను కాంట్రాక్ట్ వ్యాపారానికి వాడుకుంటున్నట్లుగా కనిపిస్తుందన్నారు.అభివృద్ధి అంటే అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తూ అదనంగా విద్యను బలోపేతం చేయడం లాంటిది గాని అలా కాకుండా కేవలం ప్రభుత్వం గుర్తింపు కోసం విద్యాసంస్థలను నాశనం చేయడం భరించరానిదిగా ఉందన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లాకు పెద్దదిక్కుగా ఉన్న మహాత్మా గాంధీ వైద్యశాల పేదల కోసం ఎన్నో ఏళ్లుగా వైద్య సేవలు అందిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడేదని ప్రస్తుతం వైద్య సదుపాయాలు లేక అల్లాడిపోతూ ప్రజలను పట్టించుకున్న దిక్కు లేదని లెక్కలేనంతమంది ప్రజలు వైద్యమందక ప్రాణాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు.రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ వైద్యం గాని ప్రభుత్వ వైద్యం గాని కేవలం హైదరాబాద్ కె పరిమితమైపోయి పేదవాళ్లు వైద్యం చేయించుకోలేని పరిస్థితికి తీసుకొస్తున్నారని హెచ్చరించారు.ప్రభుత్వ నిధులతో పబ్లిక్ హెల్త్ సెంటర్స్ మొదలుకొని ప్రభుత్వ వైద్యశాలలు అభివృద్ధి చెందడంతో పాటు కార్పొరేట్ స్థాయి వైద్యశాలలో ఆరోగ్యశ్రీ సదుపాయాలతో మెరుగైన వైద్యాలు చేసుకోవలసిన సాధారణ ప్రజలు వైద్యశాఖ నిర్వాహకంతో పూర్తిగా ఇబ్బందులను ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు.ప్రభుత్వ వైద్య సౌకర్యాలు తగ్గిపోతున్నాయి ప్రజలు పిట్టల చనిపోతున్నారని తీవ్ర మనస్థాపానికి గురయ్యారు.ప్రజా సంఘాలు గాని ప్రజాప్రతినిధులు గాని ప్రతిపక్షాలు గాని విద్యా, వైద్య రంగాల సౌకర్యాలు మెరుగుపరచడం కోసం ప్రజలకు సకాలంలో వైద్యం అందడం కోసం ఎన్నో పోరాటాలు చేయాల్సి ఉంటుండగా వాటిని ఏమి పట్టించుకోకుండా కులాల పిచ్చిలో కొంతమంది మతాల పిచ్చిలో మరి కొంతమంది రాజకీయ పిచ్చిలో నాయకులు పైస సంపాదనలో ప్రజా ప్రతినిధులు పదవి దాహాలలో అధికారులు పరిపాలన మోజులో ప్రభుత్వాల పెద్దలు ఎవరికి వారే యమునా తీరే అనే రీతిగా పరిపాలనను మర్చిపోయి పైస సంపాదనలో పడి సంపాదిస్తున్న పైసలను లెక్కబెట్టుకుంటూ కాలయాపన చేస్తున్నారన్నట్టుగా ప్రభుత్వాల అజమాయిషి కొనసాగుతుందన్నారు.విశ్వవిద్యాలయాలలో నియమించబడిన వీసీ లందరూ ముఖ్యమంత్రి కన్నా ఎక్కువగా ఫీల్ అవుతున్నారని అధికారం అనే రాజబోగాలను అనుభవిస్తూ విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు.అసమర్థపు వీసీలను నియమించి యూనివర్సిటీలను భ్రష్టు పట్టిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు.అధికారమనే పదవులను కండ్లపైనెత్తిన పెట్టుకొని విద్యార్థులను విపరీతంగా వేధించే పనిలో వీసీలు బిజీ అయిపోయారని విశ్వవిద్యాలయాలు తిట్టిపోసుకుంటున్నయన్నారు.

ఇంచుమించు వీసీలు కూడా రాజకీయ నాయకుల వలె అబద్దాలకు ఎగబడుతూ వీసీ అధికార హోదాను దిగజారుస్తున్నారని గుర్తు చేశారు.విద్యా వ్యవస్థలను విద్యా ప్రమాణాలను అభివృద్ధి చేయాల్సిన వీసీలు అన్ని యూనివర్సిటీలలో చదువులకన్నా ఆర్ఎస్ఎస్ శిబిరాలను ఎక్కువగా పెంచి పోషిస్తున్నారని దానివల్ల విశ్వవిద్యాలయ విద్యా భవిష్యత్తు సమూలంగా నాశనం చేసే పనిలో నిమగ్నమైపోయినట్లుగా అధికారాన్ని కొనసాగిస్తున్నట్లు అన్ని విశ్వవిద్యాలయ సమాజాలు గుర్రుగా ఉన్నట్లు తెలిపారు.దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో విద్యపై వైద్యంపై పోరాడేది,కొట్లాడేది కేవలం విద్యార్థి సంఘాలేనని వాళ్లను పూర్తిగా అణిచివేస్తే గాని అధికారులకు తిరిగి ఉండదని అవినీతి అక్రమార్కులకైతే దోచుకున్నోనికి దోచుకున్నంతగా సంపాదించుకోవచ్చునని కుట్రల కోణాలు ఎక్కువగా కొనసాగిస్తూ బలపరుస్తుండడాన్ని గమనిస్తుంటే వాటి వల్ల ప్రభుత్వ చిత్తశుద్ధి పూర్తిగా నశించిపోతుందన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యా మండలి కౌన్సిల్ మినహాయిస్తే......కస్తూర్బా గురుకులాలు పాఠశాలలు జూనియర్ కళాశాలలో డిగ్రీ పీజీ టెక్నికల్ కళాశాలలు,ప్రభుత్వ ప్రైవేటు యూనివర్సిటీలు,వైద్య యూనివర్సిటీలు, ఏ విధంగా పనిచేస్తున్నాయో రాష్ట్రమంతా గమనిస్తుందన్నారు.అధికారం ముసుగులో రాజకీయాలను పెంచి పోషించడం అధికార ముసుగులో అక్రమార్కులను పెంచి పోషించడం అధికార ముసుగులో విద్యార్థులను అణిచివేయడం అధికార ముసుగులో ఆర్ఎస్ఎస్ టీచర్ల ముఠాను తయారు చేయడం.అధికార ముసుగులో అవినీతిపరులను రక్షించడం అధికార ముసుగులో వైద్య సేవలో నకిలీ వైద్యాన్ని నకిలీ మందుల సరఫరాను పెంచి పోషించడం ఇవన్నీ ఒక వైపు సజావుగా సాగుతుంటే ప్రభుత్వం మాత్రం విద్యా వైద్యం పట్ల చిత్తశుద్ధితో కట్టుబడి ఉన్నామని అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని గొప్పలు చెబుతుండడం హీనంగా ఉందన్నారు.2025/26 మెడికల్ కౌన్సిలింగ్లో సీట్ల కేటాయింపు గందరగోళానికి పాల్పడ్డారని సంపన్న వర్గాలకు చూడముచ్చటగా అవకాశాలు కల్పిస్తూ కింది స్థాయి వర్గాలను తొక్కేసారని గుర్తుచేస్తూ కేవలం వైద్య సీట్లతో పాటు గ్రూప్ 1 ఉద్యోగాలను కేటాయించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా 7.8శాతం జనాభా కలిగిన అన్ని వర్గాల ఓసీలను 15 శాతానికి పెంచి చూపిస్తూ అందులో కేవలం ఈడబ్ల్యూఎస్ కోటాలోనే 10 శాతం రిజర్వేషన్లను అమలుపరుస్తూ రాజ్యాంగానికి విరుద్ధమైన దుబారా పాలనకు తలపిస్తున్నారని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా కేవలం రెండు శాతం ఉన్న ఈడబ్ల్యూఎస్ ఓసి కులాలు రాజ్యాంగబద్ధంగా పేదవాళ్లకు దక్కాల్సిన హక్కులను, ఫలాలను, ఉద్యోగాలను,రిజర్వేషన్లను బలవంతంగా లాక్కుంటూ అన్ని రకాలుగా లబ్ధి పొందుతూ అనుభవిస్తున్నారని దానిని ఇంతలా పెంచి పోషించడంలో ప్రభుత్వాలు విపరీతమైన అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని హెచ్చరించారు.దేశవ్యాప్తంగా సుమారుగా లక్ష ప్రభుత్వ పాఠశాలలు మూసి వేయవడగా ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో సుమారు 12 వేల పైబడి ప్రభుత్వ పాఠశాలలో మూసివేయబడినట్లుగా గణాంకాలు తెలుపుతున్నాయన్నారు.ప్రజా సంఘాలు వీటన్నిటిపై పోరాడేది ఏమైనా ఉందా అంటూ వాళ్ళ బాధ్యతను గుర్తు చేశారు.కొంతమంది మేధావులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను తీవ్రంగా ఖండిస్తూ సమాజాన్ని ప్రభావితం చేస్తుంటే అధికార దాహార్తి కలిగిన ప్రభుత్వ అధికారులు ప్రభుత్వాలు కొనసాగిస్తూ పెంచి పోషిస్తున్న అవినీతిలో కూరుకుపోతున్నారని మండిపడ్డారు.ప్రస్తుతం దేశవ్యాప్తంగా మత పిచ్చి పెరిగిపోయి విద్య వైద్యం పూర్తిగా సమూలంగా నాశనవస్థకు చేరువైందని వాటిని కాపాడుకోలేకపోతే పేదవాళ్లకు బ్రతికే అవకాశం ఉండదని ప్రజలు గమనించవలసిందిగా కోరారు.మతం ముసుగులో విద్యను రాజకీయ ముసుగులో వైద్యాన్ని సమూలంగా నిర్బంధించే రాజకీయ పాలనలు దేశవ్యాప్తంగా కొనసాగుతున్నాయని ఎన్నికలవేళలో ప్రభుత్వాల డ్రామాలు ప్రభుత్వాల హామీలు ప్రజలపై చూపిస్తున్న ఆదరాభిమానాలు ఎన్నికల అవ్వగానే వాటన్నిటికీ విరుద్ధంగా ఓట్లేసి గెలిపించిన ప్రజలపై విపరీతమైన కసి పెంచుకొని కేవలం సాధారణ ప్రజలను మాత్రమే తొక్కేస్తున్నారని దానినే రకరకాల పేర్లతో ప్రభుత్వాలను నడిపిస్తున్నారని ఇకనైనా ప్రజలు క్షేత్రస్థాయిలో వాటిని పసిగట్టాల్సిందిగా కోరారు.

# ఐక్య రౌండ్ టేబుల్ సమావేశాన్ని జయప్రదం చేయాలి : ఈర్ల కుమార్



**వరంగల్(జై భీమ్ న్యూస్)**

దళిత క్రైస్తవ ఐక్య వేదిక ఆధ్వర్యంలో జరగబోతున్న ఐక్య రౌండ్ టేబుల్ సమావేశాన్ని విజయవంతం చేయాలని దళిత క్రైస్తవ ఐక్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఈర్ల కుమార్ పిలుపునిచ్చారు. వరంగల్ మహానగర పాలక సంస్థ 22వ డివిజన్ కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్ ను ఈర్ల కుమార్ మర్యాదపూర్వకంగా కలసి,నవంబర్ 10న వరంగల్ కెమిస్ట్రీ భవన్‌లో జరగబోయే ఐక్య రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరుకావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బస్వరాజ్ కుమార్ సమావేశానికి తప్పకుండా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఈర్ల కుమార్ మాట్లాడుతూ “భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచినా,దళితుల ఆర్థిక పరిస్థితిలో గణనీయమైన మార్పు రాలేదు. ఆర్థికాభివృద్ధి లేకపోవడం వల్ల అనేక కుటుంబాలు సమస్యలను ఎదుర్కొంటున్నాయి. మనసులో మార్పు కోసం, సత్సమాజం కోసం దళితులు క్రైస్తవ మార్గాన్ని స్వీకరిస్తున్నారు. కానీ క్రీస్తు మార్గంలో నడుస్తున్నందుకు ఎస్సీ రిజర్వేషన్లను కోల్పోవడం అన్యాయం,” అన్నారు. దళితులు ఏ మతాన్నీ స్వీకరించినా,వారిలోని సామాజిక దళితత్వం మారదని,కాబట్టి దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాల్సిన అవసరం అత్యవసరమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవ ఐక్య వేదిక కోర్ కమిటీ సభ్యులు లింగాల ఇమ్మానియేల్,జన్ను ప్రభాకర్, జన్ను యోసేప్ రాజ్, నన్ను సుధాకర్,అడ్వకేట్ జె. ఆనంద్ ఎం. బిక్షపతి, డా. సింగారపు సునీల్ కుమార్ (ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్) పాల్గొన్నారు.

# యూపీలో దారుణం.. జర్నలిస్టును 24 పోట్లు పొడిచి చంపిన నిందితులు

**ప్రయాగ్‌రాజ్‌లో జర్నలిస్టు దారుణ హత్య**

**లక్ష్మీ నారాయణ్ సింగ్‌ను కత్తులతో పొడిచి చంపిన దుండగులు**

**పాత వివాదమే హత్యకు కారణమని పోలీసుల ప్రాథమిక నిర్ధారణ**

**విశాల్ అనే నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**

**పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం ముమ్మర గాలింపు**

**జై భీమ్ న్యూస్, ఉత్తరప్రదేశ్**

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో దారుణం చోటుచేసుకుంది. లక్ష్మీ నారాయణ్ సింగ్ అలియాస్ పప్పు సింగ్ (54) అనే జర్నలిస్టును దుండగులు అత్యంత కిరాతకంగా నరికి చంపారు. నగరంలోని ఓ హోటల్ సమీపంలో గురువారం ఈ ఘటన జరిగింది. మృతుడు హైకోర్టు బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు అశోక్ సింగ్‌కు మేనల్లుడు. పప్పు సింగ్‌పై కత్తులతో దాడి చేసిన నిందితులు ఆయన మెడ, పొట్ట, చేతులపై విచక్షణా రహితంగా పొడిచారు. ఆయన శరీరంపై 24కు పైగా లోతైన గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో కుప్పకూలిన ఆయన్ను వెంటనే స్వరూప్ రాణి నెహ్రూ ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. కొద్ది రోజుల క్రితం మృతుడికి, నిందితులకు మధ్య ఓ వివాదం జరిగిందని ప్రాథమిక విచారణలో తేలిందని అదనపు పోలీస్ కమిషనర్ అజయ్ పాల్ శర్మ తెలిపారు. అయితే, హత్యకు దారితీసిన కచ్చితమైన కారణాలపై లోతుగా విచారణ జరుపుతున్నామన్నారు. “ఈ హత్యకు సంబంధించి విశాల్ అనే నిందితుడిని అరెస్ట్ చేశాం. పరారీలో ఉన్న మరో ఇద్దరి కోసం గాలిస్తున్నాం,” అని అజయ్ పాల్ శర్మ మీడియాకు వివరించారు. మిగిలిన నిందితులను కూడా త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థులే భారత దేశ అభివృద్ధికి పునాదులు

**డా.పెరుమాండ్ల రామకృష్ణ**



**గుంటూరు(జై భీమ్ న్యూస్)**

గుంటూరు గాంధీ పార్క్ వెనుక ఉన్న స్టార్ కన్వెన్షన్ హాల్‌లో హారిక కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ విద్యార్థులు ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ అసోసియేషన్ ఆఫ్ ఫిజియోథెరపిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ మాట్లాడుతూ “నేటి విద్యార్థులే రేపటి భారతదేశ అభివృద్ధికి పునాదులు. హారిక ఫిజియోథెరపీ కాలేజ్‌లో విద్యార్థులు మంచి నాలెడ్జ్‌తో పాటు సామాజిక బాధ్యత గల పౌరులుగా ఎదుగుతున్నారు. ఇక్కడి ఉపాధ్యాయులు పుస్తక విద్యతో పాటు ప్రాక్టికల్ జ్ఞానాన్ని అందించి వారిని సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా తీర్చిదిద్దుతున్నారు” అని అన్నారు. డాక్టర్ రామకృష్ణ మరింతగా మాట్లాడుతూ “ఇక్కడ బోధన చేస్తున్న ఉపాధ్యాయులందరికీ ఫిజియోథెరపీపై మంచి అవగాహన,పట్టుదల ఉంది. ఈ కాలేజీ నుంచి బయటకు వచ్చే విద్యార్థులు దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా విదేశాల్లో కూడా ప్రతిభ చాటుతున్నారు” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డా. షేక్ సుభాని,వైస్ ప్రిన్సిపల్ హరి,ఉపాధ్యాయులు మరియు అతిథులుగా రేగుంట సునీల్,కవ్వంపల్లి రవి, పోషయ్య తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఉత్సాహంగా పాల్గొని, ఫ్రెషర్స్ డే వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు.

# కర్నూలు బస్సు ప్రమాదంలో వీడిన మిస్టరీ

**బైక్ వెనుక కూర్చున్న ఎర్రిస్వామి అనే యువకుడ్ని ప్రశ్నించిన పోలీసులు**

**బైక్‌ను బస్సు ఢీకొట్టలేదని తేలిన వైనం**

**ముందుగా బైక్ స్కిడ్ అయి డివైడర్‌ను ఢీకొట్టిందని నిర్ధారణ**

**కిందపడిన బైక్‌ను బస్సు ఈడ్చుకెళ్లడంతో మంటలు చెలరేగాయి**

**ప్రమాదంలో 19 మంది మృతి చెందినట్లు హోంమంత్రి ప్రకటన**

**కర్నూలు, జై భీమ్ న్యూస్**

కర్నూలు జిల్లాలోని చిన్నటేకూరు వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం వెనుక ఉన్న మిస్టరీ వీడింది. తొలుత ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు, బైక్‌ను నేరుగా ఢీకొట్టడం వల్లే మంటలు చెలరేగాయని భావించగా, పోలీసుల దర్యాప్తులో అది తప్పని తేలింది. బైక్‌పై వెనుక కూర్చుని ప్రయాణిస్తూ స్వల్ప గాయాలతో బయటపడిన ఎర్రిస్వామిని పోలీసులు ప్రశ్నించడంతో అసలు వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. శివశంకర్, అతని స్నేహితుడు ఎర్రిస్వామి ఇద్దరూ బైక్‌పై లక్ష్మీపురం నుంచి రాత్రి 2 గంటలకు బయలుదేరారు. ఎర్రిస్వామిని ఇంటి వద్ద దించేందుకు శివశంకర్ తుగ్గలి బయల్దేరాడు. మార్గమధ్యంలో కియా షోరూం వద్ద ఓ పెట్రోల్ బంకులో ఇంధనం నింపుకున్నారు. రోడ్డుపైకి వచ్చిన కొద్దిసేపటికే వారి బైక్ అదుపుతప్పి స్కిడ్ అయింది. వేగంగా కుడివైపున ఉన్న డివైడర్‌ను ఢీకొట్టడంతో ఇద్దరూ కిందపడిపోయారు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన శివశంకర్ అక్కడికక్కడే మృతి చెందాడు. స్వల్ప గాయాలైన ఎర్రిస్వామి, రోడ్డుపై ఎగిరిపడిన తన స్నేహితుడిని, రోడ్డు మధ్యలో ఉన్న బైక్ ను పక్కకి తీయాలని అనుకున్నాడు. శివశంకర్‌ను రోడ్డు పక్కకు లాగేందుకు ఎర్రిస్వామి ప్రయత్నిస్తున్న సమయంలోనే, ట్రావెల్స్ బస్సు వేగంగా వచ్చింది. రోడ్డు మధ్యలో పడి ఉన్న వారి బైక్‌ను చాలాదూరం ఈడ్చుకెళ్లింది. దాంతో ఒక్కసారిగా నిప్పురవ్వలు చెలరేగి మంటలు వ్యాపించాయి. ఈ క్రమంలోనే బస్సు పూర్తిగా దగ్ధమైంది. బస్సు మంటల్లో చిక్కుకోవడం చూసిన ఎర్రిస్వామి భయపడి తన స్వగ్రామం తుగ్గలి వెళ్లిపోయాడు. కాగా, ఈ ఘోర దుర్ఘటనలో 19 మంది ప్రయాణికులు సజీవదహనమైనట్లు రాష్ట్ర హోంమంత్రి అనిత నిన్న ప్రకటించిన విషయం విదితమే. మొదట ఇది రోడ్డు ప్రమాదంగా భావించినా, ఎర్రిస్వామి వాంగ్మూలంతో ప్రమాదానికి దారితీసిన పరిస్థితులపై స్పష్టత వచ్చింది.

# హైదరాబాద్‌లో కాల్పుల కలకలం

**జై భీమ్ న్యూస్, హైదరాబాద్**

హైదరాబాద్ నగరంలో కాల్పుల కలకలం రేగింది. శనివారం సాయంత్రం చాదర్‌ఘాట్ ప్రాంతంలో ఇద్దరు సెల్ ఫోన్ దొంగలపై సౌత్ ఈస్ట్ జోన్ డీసీపీ సాయి చైతన్య స్వయంగా కాల్పులు జరిపారు. తనపై కత్తితో దాడికి యత్నించడంతో ఆయన ఆత్మరక్షణ కోసం కాల్పులు జరపాల్సి వచ్చింది. ఈ ఘటనలో ఇద్దరు దొంగలకు గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే, డీసీపీ సాయి చైతన్య శనివారం సాయంత్రం నగర పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సమావేశం ముగించుకుని తిరిగి తన కార్యాలయానికి వస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. చాదర్‌ఘాట్ విక్టరీ ప్లే గ్రౌండ్ సమీపంలో ఇద్దరు వ్యక్తులు ఒకరి నుంచి సెల్‌ఫోన్ లాక్కొని పారిపోవడాన్ని ఆయన గమనించారు. వెంటనే అప్రమత్తమైన డీసీపీ, తన గన్‌మెన్‌తో కలిసి వారిని పట్టుకునేందుకు వెంబడించారు. ఈ క్రమంలో దొంగల్లో ఒకరు డీసీపీపై కత్తితో దాడికి ప్రయత్నించాడు. ఈ క్రమంలో జరిగిన తోపులాటలో డీసీపీ కిందపడిపోయారు. అనంతరం ఇద్దరు దొంగలు పారిపోయేందుకు ప్రయత్నించగా... డీసీపీ, గన్ మెన్ రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. దాంతో దొంగలు గాయపడి, పోలీసులకు పట్టుబడ్డారు. పోలీసులు ఇద్దరినీ అదుపులోకి తీసుకుని చికిత్స నిమిత్తం బంజారాహిల్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో స్థానికంగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న సౌత్ ఈస్ట్ జోన్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. స్వల్పంగా గాయపడిన డీసీపీ సాయి చైతన్యకు మలక్ పేట ఆసుపత్రిలో చికిత్స అందించారు. పట్టుబడిన నిందితుడి నేర చరిత్రపై పోలీసులు ఆరా తీస్తున్నారు. విధి నిర్వహణలో డీసీపీ సాయి చైతన్య చూపిన చొరవ, ధైర్యాన్ని పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# భూభారతి దరకాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి





**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద**

**జై భీమ్ న్యూస్ (వరంగల్) :**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకునేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. శనివారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డి.ఆర్. ఓ విజయలక్ష్మి తో కలసి వర్ధన్నపేట తహసిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు మండలంలోని తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు ? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి? ఎంత మందికి నోటీసులు ఇచ్చారు? క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా..? లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయి పరిశీలన నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, అర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ.. వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేసి సకాలంలో సర్టిఫికెట్ల ప్రజలకు అందజేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఎం ఎల్ యస్ పాయింట్ ద్వారా ప్రజలకు బియ్యం, నిత్యావసర సరుకులు వంటివి సరైన నాణ్యతతో, సరైన బరువుతో సరఫరా అవుతున్నాయో లేదో ఆకస్మికంగా తనిఖీ చేసి నివేదిక సమర్పించాలని డి.ఎస్.ఓ, పౌర సరఫరాల డి.ఎం , తహశీల్దారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో తహశీల్దార్ విజయ్ సాగర్, నాయబ్ తహసీల్దార్ వినయెందర్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి





**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్, ఐ.పి.ఎస్**

**జై భీమ్ న్యూస్ (వరంగల్) :**

డయల్ 100 ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని కాకతీయ విశ్వవిద్యాలయము సమావేశ ప్రాంగణంలో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గోన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్ల కఠినంగా వ్యవహారిస్తూనే వారి కదలికలు, స్థితి గతులపై నజర్ పెట్టాలని, గత కొద్ది కాలంగా రౌడీ షీటర్లు స్థానికంగా లేకుంటే, అతను ప్రస్తుతం నివాసం వుంటున్న ప్రాంతానికి చెందిన పోలీసులకు సమాచారం ఇవ్వాలని చోరీలకు పాల్పడిన నిందితులతో పాటు, గంజాయి విక్రయాలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లను తెరవాలని సైబర్ నేరాల్లో కేవలం బాధితులు నష్టపోయిన సొమ్మును తిరిగి ఇప్పించడమే కాకుండా, నిందితుడి పట్టుకొనేందుకు స్టేషన్ అధికారులు కృషి చేయాలని, పోక్సో కేసుకు సంబంధించి చేపట్టాల్సిన చర్యలన్ని గడువు లోపు పూర్తి చేయాలని రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ అధికారిగా ఎస్.ఐ స్థాయి అధికారి తప్పక విధులు నిర్వర్తించాలని, ట్రాఫిక్ పోలీసుల తరహాలోనే స్టేషన్ అధికారులు తమ పరిధిలో పెండింగ్ లో వున్న ట్రాఫిక్ జరిమానాదారులకు ఫోన్ చేసి జరిమానా చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని చోరీ కేసుల్లో రికవరీ శాతాన్ని పెంచాలని, చోరీలకు పాల్పడిన నిందితులను పట్టుకోవడం కోసం ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయడంతో పాటు నిందితులు దేశంలో ఎక్కడ వున్న అరెస్టు చేసేందుకు పోలీస్ అధికారులు ప్రణాళికను రూపోందించుకోవాలని, కేసుల్లోని నిందితులను అరెస్టు చేయడంలో స్టేషన్ అధికారులు అలసత్వం వహించోద్దని, నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజల భాగస్వామ్యంతో సిసి కెమెరాల ఏర్పాటుకై కృషి చేయడంతో సిసి కెమెరాల వినియోగం పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని, ముఖ్యంగా నిందితులకు కచ్చితంగా శిక్ష పడే రీతిలో పోలీస్ అధికారులు దర్యాప్తు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో నేర చరిత్ర వున్న వ్యక్తుల ప్రస్తుత స్థితిగతులపై వివరాలు అందుబాటులో వుండాలని, ట్రాఫిక్ ఎన్‌ఫోర్స్ కేసులను ట్రాఫిక్ పోలీసులతో పాటు, లా అండ్ ఆర్డర్ పోలీసులు నమోదు చేయాల్సి వుంటుందని. పోలీస్ స్టేషన్లలో ఆహ్లాదకరమైన వాతవరణం కోసం మొక్కల పెంపకంతో పాటు స్టేషన్ పరిసరాల్లో పరిశుభ్రంగా వుంచాలని ఇందుకోసం ప్రతి శు క్రవారం పోలీస్ స్టేషన్ లో శ్రమదానం శ్రమదానం చేయాల్సి వుంటుందని సిపి పోలీస్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో ఈస్ట్ జోన్, వెస్ట్ జోన్ డిసిపి రాజమహేంద్ర నాయక్, డిసిపి అంకిత్‌కుమార్, వరంగల్ , జనగాం ఏఎస్పీ చేతన్‌నితిన్, అదనపు డిసిపిలు రవి, ప్రభాకర్‌రావు, బాలస్వామి,తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐలు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# ఎస్.ఐ.ఆర్. జాబితా పకడ్బందిగా తయారు చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**జై భీమ్ న్యూస్ (వరంగల్)**

ఎస్.ఐ.ఆర్. ఓటర్ జాబితా పకడ్బందిగా తయారు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై జిల్లా కలెక్టర్ల తో రాష్ట్ర ఎన్నికల సంఘం సీఈఓ సి. సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వరంగల్ జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కోసం చేపట్టిన ప్రిపరేటరీ కార్యాచరణలో పురోగతి ఉండాలని, 2002 లో చేసిన ఎస్.ఐ.ఆర్. తో 2025 స్పెషల్ సమ్మరీ రివిజన్ ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియను బూత్ స్థాయి అధికారుల సహకారం తీసుకొని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. ఎస్.ఐ.ఆర్. నిర్వహణ కంటే ముందు ప్రతి పోలింగ్ బూత్ స్థాయిలో 2002 ఎస్.ఐ.ఆర్. డేటాను 2025 ఎస్.ఐ.ఆర్. డేటా తో కంపేర్ చేసుకోవాలని ఈ రెండు




జాబితాలో కామన్ గా ఉన్న పేర్లు మినహాయించి 2002 తర్వాత ఓటరుగా నమోదైన వారి వివరాలను క్షేత్ర స్థాయిలో మరోసారి ధృవీకరించాల్సి ఉంటుందని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లోజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ జిల్లాలో మూడు నియోజకవర్గాల్లో ఎస్.ఐ.ఆర్. మ్యాపింగ్ లో భాగంగా క్యాటగిరి 'ఏ' ని బి.ఎల్.ఓ. యాప్ ద్వారా



ధృవీకరిస్తామని, క్యాటగిరి సి, డి లింక్ ప్రక్రియ పూర్తి చేస్తామని అన్నారు. ఈ.ఆర్.ఓ. కార్యాలయంలో ఇద్దరు బూత్ స్థాయి అధికారులను ప్రత్యేకంగా కేటాయించి శనివారం నాటికి మ్యాపింగ్ పూర్తి చేస్తామని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డిఓ సుమ, తహసిల్దార్ శ్రీకాంత్, ఎలక్షన్ డి.టి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు సల్మాన్ ఖాన్‌పై కేసు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నామినేషన్ వివాదం పెద్ద దుమారానికిదారితీసింది. సరైన కారణం లేకుండా తన నామినేషన్లను తిరస్కరించారని రిటర్నింగ్ అధికారిని నిలదీయడంతోపాటు అధికారులపై ఆరోపణలు చేసిన బీఆర్ఎస్ మైనారిటీ నాయకుడు, హెచ్‌వైసీ వ్యవస్థాపకుడు సల్మాన్ ఖాన్‌పై కేసు నమోదైంది. సల్మాన్ ఖాన్ జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. ఈ నెల 22న నామినేషన్ల పరిశీలన అనంతరం, అన్ని నాలుగు సెట్లను రిటర్నింగ్ అధికారి సాయిరామ్ తిరస్కరించారు. ఈ నిర్ణయంపై ఆగ్రహం వ్యక్తం చేసిన సల్మాన్ ఖాన్, "కాంగ్రెస్ అభ్యర్థి నామినేషన్‌లో కొన్ని కాలమ్స్ నింపకపోయినా అంగీకరించారు, నా నామినేషన్లను మాత్రం ఎందుకు తిరస్కరించారు? అని ప్రశ్నిస్తూ అధికారులతో వాగ్వాదానికి దిగారు. అందువల్ల అక్కడ ఉద్రిక్తత నెలకొనగా, పోలీసులు జోక్యం చేసుకుని సల్మాన్ ఖాన్‌ను అక్కడినుంచి బయటకు పంపించారు. అనంతరం రిటర్నింగ్ అధికారి సాయిరామ్ ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సల్మాన్ ఖాన్‌పై కేసు నమోదు చేశారు.

## కన్నుల పండుగలా కార్తీక దీపోత్సవం



**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

రాష్ట్రవ్యాప్తంగా కార్తీక దీపోత్సవం అక్టోబర్ 22 నుండి నవంబర్ 19, 2025 వరకు భక్తి పూర్వకంగా వైభవంగా నిర్వహించబడనుంది. అని మంత్రి కొండా సురేఖ అన్నారు. ప్రతి దేవాలయం వెలుగులతో కళకళలాడేలా, భక్తి వాతావరణంలో కార్తీక దీపోత్సవాన్ని కన్నుల పండుగలా నిర్వహించాలని దేవాదాయ శాఖ ఉన్నతాధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం మట్టి ప్రమిదలు, వత్తులు, నూనె, పసుపు, కుంకుమ, తాంబూలం వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా ఉండేలా సూచించారు. ప్రతి ఆలయంలో ఆధ్యాత్మికత, భక్తి, వెలుగు నిండిన వాతావరణం నెలకొనాలని మంత్రి ఆకాంక్షించారు.

## వరంగల్‌లో టీయూడబ్ల్యూజే సమావేశం - కొత్త నియామకాలు

**వరంగల్ జై భీమ్ న్యూస్**

వరంగల్ జిల్లాలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీ.యూ.డబ్ల్యూ.జె %-%ఐ.జె.యూ) ఆధ్వర్యంలో శనివారం పి.ఆర్.ఆర్ కన్వెన్షన్ హాల్లో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షుడు శ్రీరామ్ రాంచందర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీలో ఖాళీగా ఉన్న మూడు పదవులను భర్తీ చేశారు. జాయింట్ సెక్రటరీగా బదావత్ బాలాజీ (వరంగల్ ఆంధ్రప్రభ)ను, కార్యవర్గ సభ్యులుగా గూగులోతు నరసింహ (చెన్నారావుపేట మండలం ప్రజాపక్షం), గాదెం రవి (దుగ్గొండి మండలం తెలుగు పత్రిక)లను నియమించారు. అదే సందర్భంలో వరంగల్ జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా కమిటీని కూడా నియమించారు. ఈ కమిటీలో ౦ అధ్యక్షుడిగా కందుల శ్రీధర్ (99టీవీ, వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్), ప్రధాన కార్యదర్శిగా ఊరటి రాజు (బి ఆర్ కే న్యూస్, నర్సంపేట), కోశాధికారిగా ఎండి నాజర్ (ఆర్ టీవీ, వర్ధన్నపేట) బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా తరాల రవితేజ (స్వతంత్ర టీవీ, వరంగల్ ఈస్ట్), దైనంపల్లి చైతన్య (సిటీ న్యూస్, వరంగల్ ఈస్ట్), అమ్మ రాజు (10 టీవీ, నర్సంపేట) నియమితులయ్యారు. సహాయ కార్యదర్శులుగా బేతి ఉమాశంకర్ (వి5 న్యూస్, వరంగల్ ఈస్ట్), సిద్దోజు నితీష్ (క్యూ న్యూస్, వరంగల్ ఈస్ట్), వి.కె. రవీందర్ (మహా న్యూస్, వర్ధన్నపేట)లను ఎంపిక చేశారు. కార్యవర్గ సభ్యులుగా పెసరి రాజేంద్రప్రసాద్ (భారత్ టుడే, వరంగల్), మేరుగు రాము (వి6, నర్సంపేట), ఆగారపు స్వామి (ఎస్ 6, నర్సంపేట), మునుగోటి అనిల్‌కుమార్ (ఎన్ టీవీ, వర్ధన్నపేట)లను నియమించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్, కోశాధికారి కోదాటి గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు కూర్న వెంకటేశ్వర్లు, మహాదేవుని జగదీష్, జాయింట్ సెక్రటరీలు బొమ్మగాని సతీష్‌కుమార్, చింతనూరి రాజు, కార్యవర్గ సభ్యులు ఎండి హుస్సేన్‌పాషా, బాబర్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem TV

# ఏలాంటి పొరపాట్లు లేకుండా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేయాలి







## రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను ఎలాంటి పొరపాట్లు లేకుండా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర అదనపు ముఖ్య ఎన్నికల అధికారి లోకేష్ కుమార్, ఇతర అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు- ఎన్నికల అధికారులు, ఈ ఆర్ ఓ లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ 2002 ఎలక్టోరల్ జాబితాతో నియోజకవర్గాల వారిగా 2025 ఎలక్టోరల్ జాబితా మ్యాపింగ్ చేసి 4 కేటగిరీలుగా విభజించడం జరిగిందని తెలిపారు. ఇందులో కేటగిరీ ఏ. లో 1987 కంటే ముందు జన్మించి 2002, 2025 ఎలక్టోరల్ జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ బి. లో 1987 కంటే ముందు జన్మించి 2002 ఓటరు జాబితాలో లేకుండా 2025 జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ సి లో 1987 నుంచి 2002 మద్యలో జన్మించి 2025 ఓటరు జాబితాలో నమోదు కాబడిన వారు, కేటగిరీ డి, లో 2002-2007 మధ్యలో జన్మించిన వారిగా విభజించడం జరిగిందని తెలిపారు. అన్ని కేటగిరీలు కలిపి రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3 కోట్ల 33 లక్షల ఓటర్లను మ్యాపింగ్ చేయడం జరిగిందని తెలిపారు. మొదట మ్యాపింగ్ చేయబడిన కేటగిరి ఏ జాబితాను బి.ఎల్.ఓ యాప్ ద్వారా నిర్ధారించుకోవాలని, తద్వారా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా పోర్టల్ లో నమోదు చేయబడుతుందని తెలిపారు. అనంతరం కేటగిరి సి, క్యాటగిరి డి, లలోని ఓటర్లను కేటగిరి ఏ కు మ్యాపింగ్ చేయాలని, ఈ ప్రక్రియను ఎ.ఈ.ఆర్.ఆ.ఓ ల ఆధ్వర్యంలో బి.ఎల్.ఓ సూపర్ వైజర్లు, బి.ఎల్.ఓ, లు బి.ఎల్.ఓ యాప్ ద్వారా వచ్చే శనివారం నాటికి పూర్తి చేయాలని తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మొదట కేటగిరి ఏ.ఓటరు జాబితాను కన్ఫామ్ చేస్తామని తర్వాత కేటగిరి సి,డి లను కేటగిరి మ్యాపింగ్ శనివారం కల్లా పూర్తి చేస్తామని, రాష్ట్ర ఎన్నికల అధికారి సూచనలు పాటిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, రెవెన్యూ డివిజన్ అధికారులు హనుమకొండ, పరకాల రాథోడ్ రమేష్, డాక్టర్ కే. నారాయణ సంబంధిత జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# యామిని తేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్

**జై భీమ్ న్యూస్ (తమిళనాడు) :**



శనివారం రోజున యామిని తేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ తమిళనాడు స్టేట్ లోని పాలిపాట్, తీరుతని తాలూకా, తిరువాల్లూరు డిస్ట్రిక్ట్ లో ఫ్రీ మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగినది. ప్రజలు డాక్టర్లకు తమ అనారోగ్య విషయాలు తెలుపుతూ డాక్టర్ల దృష్టికి వచ్చిన అంశాలదృష్ట,డాక్టర్ల సూచన మేరకు,బీపీ, డైబెటిక్ టెస్ట్ చేయడం జరిగింది. జిల్లా లోని ప్రజలు చాలా ఎక్కువ సంఖ్యలో టెస్ట్ లు వినియోగించుకున్నారు. డాక్టర్స్ కూడా చాలా శ్రద్ధగా టెస్ట్ చేసి మెడిసిన్ కూడా అందించడం జరిగింది.ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ అండ్ ఫౌండర్ డా. విశాల రావు మాడుపతి మాట్లాడుతూ ఇలాంటి ఫ్రీ మెడికల్ క్యాంపు వలన మా సంస్థ కొందరికైనా మేలు జరుగుతుందని, భవిష్యత్తులో ఇలాంటివి క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. పేదలకు సేవ చేయడం అంటే నాకు చాలా సంతోషం సంతృప్తి గా ఉంటుందని చెప్పారు.సంస్థ తరపున క్యాంపు కి వచ్చి టెస్ట్ లు చేసి మెడిసిన్ అందచేసిన డాక్టర్స్ కి హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియాచేశారు.

# డీసీపీ చైతన్య కాల్పులపై సీపీ సజ్జనార్ క్లారిటీ

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**





చార్మినార్ చౌక్‌లో చోటుచేసుకున్న కాల్పుల ఘటనపై హైదరాబాద్ సీపీ సజ్జనార్ స్పందించారు. చార్మినార్ ఫుట్‌వేర్ మార్కెట్ గ్రౌండ్ సమీపంలో ఇద్దరు దొంగలు సెల్‌ఫోన్ దొంగతనం చేస్తూ పారిపోతుండగా పోలీసులు వారిని తరుమి పట్టుకునే ప్రయత్నం చేశారు. ఈస్ట్ జోన్ డీసీపీ చైతన్య పర్యవేక్షణలో పోలీసులు గస్తీ నిర్వహిస్తుండగా ఘటన చోటుచేసుకుంది. ఈ క్రమంలో ఒక దొంగ తన వద్ద ఉన్న కత్తితో పోలీసులపై దాడి చేయడానికి ప్రయత్నించగా, ఆత్మరక్షణలో భాగంగా డీసీపీ చైతన్య దొంగలపై రెండు రౌండ్ల కాల్పులు జరిపినట్లు సీపీ తెలిపారు. ఈ ఘటనలో ఒక దొంగ కాలు వద్ద గాయపడ్డాడు. గాయపడిన దొంగను వెంటనే ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. సీపీ సజ్జనార్ మాట్లాడుతూ ,పోలీసులపై దాడి చేసే ప్రయత్నం జరిగిందని, డీసీపీ చైతన్య ఆత్మరక్షణలోనే కాల్పులు జరిపారు. సంఘటన స్థలంలో పోలీసులు చట్టబద్ధంగా వ్యవహరించారు అని స్పష్టం చేశారు. చార్మినార్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనపై పూర్తి విచారణ జరుపుతున్నామని, చట్టాన్ని ఎవరూ తమ చేతుల్లోకి తీసుకోవద్దని సీపీ హెచ్చరించారు. ఈ ఘటనతో అక్కడ కొద్ది సేపు ఉద్రిక్తత నెలకొంది. పోలీసులు పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

# డాక్టర్ పాకాల సంతోష్ కుమార్‌కు నిక్విటీ అవార్డు ప్రధానం




**జై భీమ్ న్యూస్ (కే.యూ క్యాంపస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ, ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ పాకల సంతోష్ కుమార్ కు "బ్రెయిన్ ఓ విజన్" సంస్థ ఆధ్వర్యంలో, హైదరాబాద్ లోని టి.హబ్ ప్రాంగణం లో నిర్వహించిన భారత్ ఎడ్యుకేషన్ ఎక్సలెన్స్ అవార్డ్స్ %-% 2025 కార్యక్రమంలో "నిక్విటి అవార్డ్" (యంగ్ డాక్టరేట్ కేటగిరీ) విభాగంలో అవుట్‌స్టాండింగ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ అవార్డు ని అందుకున్నారు. 2025 సంవత్సరంలో 152 ప్లేస్‌మెంట్లు, 2026 సంవత్సరానికి 93 ప్లేస్‌మెంట్లు సాధించడంలో ఆయన చూపిన అద్భుతమైన కృషికి గాను ఈ అవార్డు ప్రదానం చేయబడింది. ఈ అవార్డును కార్యక్రమంలోని ప్రధాన అతిథులు బుద్ధ చంద్రశేఖర్, ఏ.ఐ.సి.టీ.ఈ చీఫ్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్, జే.ఎన్.టీ.యూ కాకినాడ, వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ చెకూరి శివరామకృష్ణ ప్రసాద్, అందజేశారు. ఈ గౌరవం డా. సంతోష్ కుమార్ విద్యార్థుల ఉపాధి అభివృద్ధి పట్ల అంకితభావం, నాయకత్వం , నిరంతర కృషికి కాకతీయ విశ్వవిద్యాలయ, ఇంజనీరింగ్ కళాశాల (కో ఎడ్యుకేషన్) ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్. రమణ, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు, అభినందించారు.

# ఐ.జె.యు వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా బాదావత్ బాలాజీ నాయక్

**వరంగల్ జై భీమ్ న్యూస్**



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐ.జె.యు - టీయూడబ్ల్యూజె) వరంగల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా సీనియర్ రిపోర్టర్ బాదావత్ బాలాజీ నాయక్ ను ఎన్నుకున్నారు. శనివారం వరంగల్ హంటర్ రోడ్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఐజేయు జిల్లా విస్తృత సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా కొత్త సభ్యులను కమిటీలో చేర్చినట్లు జిల్లా అధ్యక్షుడు రామచందర్, ప్రధాన కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్ తెలిపారు. గత కొన్నేళ్లుగా ఐజేయు కార్యక్రమాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న బాదావత్ బాలాజీ నాయక్ ను ఏకగ్రీవంగా జిల్లా జాయింట్ సెక్రటరీగా ఎన్నుకున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రామచందర్, దుర్గాప్రసాద్‌లు మాట్లాడుతూ - తెలంగాణ రాష్ట్ర ఐజేయు ఆదేశాల మేరకు బాలాజీ నాయక్‌ను జాయింట్ సెక్రటరీగా ఎంపిక చేయడం జరిగినది" అని తెలిపారు. తన ఎన్నికపై బాలాజీ నాయక్ స్పందిస్తూ తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన ఐజేయు నాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని అన్నారు.

# వేములవాడ రాజన్న ఆలయం హుండీ లెక్కింపు

## 36 రోజుల్లో రూ. 2.19 కోట్లు ఆదాయం



**వేములవాడ జై భీమ్ న్యూస్**

ప్రజల భక్తిశ్రద్ధకు ప్రతీకగా నిలిచిన శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం (వేములవాడ రాజన్న ఆలయం) హుండీ లెక్కింపు పూర్తి అయ్యింది. మొత్తం 36 రోజుల వ్యవధిలో భక్తులు సమర్పించిన హుండీ ఆదాయం రూ. 2 కోట్లు 19 లక్షలు 35 వేల 165 రూపాయలు (?2,19,35,165)గా ఆలయ అధికారులు ప్రకటించారు. భక్తుల భక్తి నిబద్ధతకు నిదర్శనంగా మిశ్రమ బంగారం 124 గ్రాములు 500 మిల్లీగ్రాములు, మిశ్రమ వెండి 10 కిలోలు 500 గ్రాములు కూడా హుండీ లెక్కింపులో లభించాయి. దేవస్థానం అధికారులు తెలిపిన వివరాల ప్రకారం, ప్రతి రోజు వేల సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకొని హుండీలో నగదు, బంగారం, వెండి, వస్తువుల రూపంలో విరాళాలు సమర్పిస్తున్నారు. ఇటీవల జరిగిన పండుగలు, శ్రావణమాస ఉత్సవాలు, వారాంతపు సెలవులు కారణంగా ఆలయానికి భక్తుల రద్దీ పెరగడం వల్ల ఆదాయం గణనీయంగా పెరిగినట్లు తెలిపారు. హుండీ లెక్కింపులో ఆలయ సిబ్బందితో పాటు భద్రతా సిబ్బంది, దేవస్థానం అధికార ప్రతినిధులు, స్థానిక బ్యాంకు ప్రతినిధులు పాల్గొన్నారు. లెక్కింపును సీసీ కెమెరాల పర్యవేక్షణలో పారదర్శకంగా నిర్వహించినట్లు అధికారులు పేర్కొన్నారు. వేములవాడ రాజన్న ఆలయం తెలంగాణలో అత్యధిక ఆదాయం వచ్చే దేవస్థానాల్లో ఒకటిగా కొనసాగుతోందని, భక్తుల సౌకర్యాల మెరుగుదలకు ఈ నిధులను వినియోగించనున్నట్లు దేవస్థానం అధికారులు వెల్లడించారు.

# జూబ్లీహిల్స్‌లో గెలుస్తే రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో గెలుపు మనదే

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై హైదరాబాద్ బీఆర్ఎస్ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించిన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో సమావేశం ప్రజలకు గత ప్రభుత్వంలో హైదరాబాద్ నగరానికి మనం చేసిన సేవలను అభివృద్ధిని గుర్తు చేయాలి.జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ భవన్‌లో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నాయకులందరూ కలిసికట్టుగా పని చేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్ నగరంలో భారత రాష్ట్ర సమితికి (బీఆర్ఎస్) ఉన్న అపూర్వమైన బలాన్ని ఈ ఉప ఎన్నికలో చాటాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. "హైదరాబాద్ నగర ప్రజలు మన పార్టీ పట్ల అద్భుతమైన నమ్మకాన్ని చూపించి వందకు వందశాతం సీట్లను గత ఎన్నికల్లో మన పార్టీకే కట్టబెట్టారు. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలి" అని ఆయన అన్నారు.నగర నాయకులకు, జీహెచ్ఎంసీ కార్పొరేటర్లకు హైదరాబాద్ సమస్యలపై అవగాహన ఉందని కేటీఆర్ తెలిపారు. హైదరాబాద్ నగరం కోసం గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషి, చేపట్టిన అన్ని కార్యక్రమాలను ప్రజలకు మరోసారి గుర్తు చేయాలని సూచించారు. "మన ప్రభుత్వ హయాంలో హైదరాబాద్ నగరంలోని ప్రతి గల్లీలో రహదారుల నిర్వహణ నుంచి మొదలుకొని ఎస్ఆర్‌డీపీ ద్వారా చేపట్టిన అద్భుతమైన ఫ్లై ఓవర్లు, 20వేల లీటర్ల ఉచిత తాగు నీటి పథకం, ఆటంకాలు లేకుండా నీటి సరఫరా, అద్భుతమైన పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి ఒక్కరికి అందిన అభివృద్ధి సంక్షేమ ఫలాల వరకు అన్నింటిని ప్రజలకు వివరించాలి" అని ఆయన దిశానిర్దేశం చేశారు. మరోవైపు, కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజలకు గుర్తు చేయాలని కేటీఆర్ సూచించారు. హైదరాబాద్ నగరంలో రోజురోజుకు దిగజారుతున్న కనీస ప్రజల అవసరాలైన పారిశుద్ధ్యం, తాగునీటి సరఫరా, మురికినీటి కాలువల నిర్వహణ వంటి వాటి సమస్యలను ప్రజలకు వివరించాలని కేటీఆర్ కోరారు. కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ నగర అభివృద్ధిని పూర్తిగా పక్కన పెట్టి కేవలం రాజకీయాలకే పాల్పడుతుందని ఆయన విమర్శించారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్ మోసాలను, 22 నెలల పాలనలో జరిగిన 'హైడ్రా విధ్వంసం'ను ఎక్కడికక్కడ వివరించాలని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చి మోసం చేసిన తీరును పార్టీ శ్రేణులు వివరించాలని ఆయన దిశానిర్దేశం చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో పార్టీ గెలిస్తే, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఏకపక్షంగా గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. "ఇప్పటికే రెండుసార్లు జీహెచ్ఎంసీ పైన గులాబీ జెండా ఎగిరింది. మూడోసారి కూడా గులాబీ జెండా ఎగరడం ఖాయం" అని ఆయన అన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మాత్రమే కాదని, హైదరాబాద్ నగరంలో రానున్న రోజుల్లో పార్టీ మారిన ఖైరతాబాద్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యేల పైన అనర్హత వేటు కచ్చితంగా పడుతుందని, ఆ రెండు నియోజకవర్గాల్లో కూడా ఉప ఎన్నికలు తప్పవని కేటీఆర్ అన్నారు. వీటితోపాటు రాష్ట్రవ్యాప్తంగా పార్టీ మారిన ఎమ్మెల్యేల నియోజకవర్గాల్లో ఉప ఎన్నికలు వస్తాయని తెలిపారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నిక విజయం ఖాయమని, అయితే మెజార్టీ కోసం మనం మరింత కష్టపడాలని కేటీఆర్ నాయకత్వానికి సూచించారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్‌కు ఓటు వేసేలా ప్రజలకు మన ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని కోరారు.



# కొండపూర్లో రూ.86 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

**4300 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసిన హైడ్రా**
**ఆక్రమణదారులపై క్రిమినల్ కేసులు నమోదు**

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్) :**

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం కొండపూర్లో మరో పెద్ద భూకబ్జాను హైడ్రా అడ్డుకుంది. దాదాపు రూ. 86 కోట్ల విలువైన భూమిని కాపాడింది. శుక్రవారం రాఘవేంద్ర కాలనీలో 2000 గజాల పార్కు స్థలాన్ని కాపాడిన హైడ్రా, ఆ దగ్గరలోనే ప్రజావసరాలకు ఉద్దేశించిన 4300 గజాల స్థలాన్ని శనివారం కాపాడింది. కొండపూర్, రాజరాజేశ్వరి నగరంలోని ఉస్మానియా యూనివర్సిటీ టీచర్స్ వెల్ఫేర్ సొసైటీలో 4300 గజాల స్థలానికి కబ్జాల చెర నుంచి విముక్తి హైడ్రా విముక్తి కల్పించింది. 1978 లో వేసిన గ్రామ పంచాయతీ లేఅవుట్లో మొత్తం 350 ప్లాట్లు ఉన్నాయి. ఇక్కడ పాఠశాల భవనంతో పాటు ఇతర ప్రజావసరాల కోసం 4300 గజాల స్థలాన్ని అప్పట్లో లేఅవుట్ చేసిన చింతల పోచయ్య, ఆయన కుటుంబ సభ్యులు చూపించారు. అదే స్థలాన్ని లేఔట్ వేసిన పోచయ్య తో పాటు ఆయన కుటుంబ సభ్యుడు చింతల రాజు 3 భాగాలుగా విడదీసి లావాదేవీలు నిర్వహించడంలో కొళ్ల మాధవ రెడ్డి హస్తం ఉందని తప్పుడు డాక్యుమెంట్లతో అమ్మకాలు చేశారంటూ వాపోయారు. కొళ్ల మాధవరెడ్డి కుమారుడు ఒక భాగాన్ని కొనగా.. చింతల పోచయ్య, చింతల రాజు పేరిట మీద రెండు భాగాలు ఉన్నట్టు డాక్యుమెంట్లు సృష్టించారు. ఈ మూడు భాగాల్లో కొళ్ల మాధవరెడ్డి డెవలప్మెంట్ అగ్రిమెంట్ కుదుర్చుకుని దందా నడుపుతున్నారు. ఇదే విషయాన్ని కాలనీ ప్రతినిధులు జి.హెచ్.ఎ.సి కి గతంలో ఫిర్యాదులు చేశారు. ఎలాంటి చర్యలు తీసుకేదని వాపోయారు. దీంతో హైడ్రా ప్రజావాణిలో ఫిర్యాదు చేసారు. హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ ఆదేశాల మేరకు సంబంధిత అధికారులతో హైడ్రా క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఆక్రమణలు నిజమే అని నిర్ధారించుకున్నాక హైడ్రా కమిషనర్ ఏ.వీ రంగనాథ్ ఆదేశాల మేరకు శనివారం అక్కడ ఆక్రమణలను తొలగించింది. 4300 గజాల స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి హైడ్రా బోర్డులను ఏర్పాటు చేసింది. అలాగే అక్కడ భూమిని అమ్మిన పోచయ్య, రాజుతో పాటు స్థలాన్ని కొన్న కొళ్ల మాధవరెడ్డి తో పాటు అతని కుమారుడిపైన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో క్రిమినల్ కేసులను నమోదు చేశారు.




# ఈ నెల 27న వరంగల్ రూరల్ జిల్లాలో మద్యం షాపుల లాటరీ

**వరంగల్ రూరల్ జై భీమ్ న్యూస్**

2025-27 సంవత్సరాలకు వరంగల్ రూరల్ జిల్లా పరిధిలోని ఏ4 మద్యం షాపుల దరఖాస్తు ప్రక్రియ ముగిసింది. జిల్లా ఎక్సైజ్ శాఖ విడుదల చేసిన వివరాల ప్రకారం, మొత్తం 57 మద్యం షాపుల కోసం 1958 దరఖాస్తులు స్వీకరించబడ్డాయి. దరఖాస్తు ఫీజుల రూపంలో ప్రభుత్వం ఖజానాకు రూ. 60 కోట్ల ఆదాయం లభించింది. దరఖాస్తుదారుల ఎంపిక కోసం లాటరీ ప్రక్రియను అక్టోబర్ 27వ తేదీ సోమవారం ఉదయం 11 గంటలకు, వరంగల్ పట్టణంలోని ఉర్సగుట్ట సమీపంలోని నాని గార్డెన్స్ ఫంక్షన్ హాల్లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, మేజిస్ట్రేట్ డాక్టర్ సత్య శారద ప్రధాన అతిథిగా హాజరై లాటరీ ప్రక్రియను పర్యవేక్షించనున్నారు. మద్యం షాపులకు దరఖాస్తు చేసిన అభ్యర్థులు లేదా వారి అధికృత ప్రతినిధులు తప్పనిసరిగా ఉదయం 9.30 గంటలకల్లా నాని గార్డెన్స్ ప్రాంగణంలో హాజరు కావాలని జిల్లా ఎక్సైజ్ శాఖ ప్రకటించింది. దరఖాస్తుదారులు హాజరు సమయంలో తమకు దరఖాస్తు సమయంలో అందిన దరఖాస్తు చేసిన రశీదు, లాటరీ కార్యక్రమానికి ప్రవేశ పాస్గా ఉపయోగించే ఒకే పత్రం (మూల పత్రం)ను తీసుకురావాల్సి ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు.

# దివ్యాంగులకు, వయోవృద్ధులకు ప్రత్యేక ప్రజావాణి

**జై భీమ్ న్యూస్, (వరంగల్)**

జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారదా ఆదేశాల మేరకు శనివారం రోజున దివ్యాంగులకు, వయోవృద్దులకు ప్రత్యేక ప్రజావాణి నిర్వహించడం జరిగింది. ఈ గ్రీవెన్స్కి జిల్లా సంక్షేమ శాఖ అధికారి బి. రాజమణి పాల్గొని దివ్యాంగుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. మొత్తం దరఖాస్తు లు (10) రాగా అవి డి.ఆర్.డి.ఏ - 03 జడ్పీ, సి.ఈ.ఓ - 01 సివిల్ సప్లయస్ -03 ఈ.డి.ఎం - 01 పి.డి మెప్మా - 01 డి.ఎం.అండ్.హెచ్. ఓ - 01 వచ్చాయి అని తెలిపారు. ఈ గ్రీవెన్స్ కి దివ్యాంగులు జిల్లా నలుమూలల నుంచి వివిధ రకాల సమస్యల తో వచ్చి దరఖాస్తులు సమర్పించారు.దరఖాస్తును సంబంధిత శాఖలకి ఎండార్స్ చేస్తూ వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారి అన్నారు. ఈ గ్రీవెన్స్ కు సంబంధించిన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, దివ్యాంగులు వయోవృద్ధుల జిల్లా కమిటీ సభ్యులు ఉన్నారు.

# భార్యపై అనుమానంతో భర్త దాడి

**కత్తెరతో హత్యాయత్నం**

**మంచిర్యాల జిల్లా జై భీమ్ న్యూస్**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని చింతగూడ గ్రామంలో భార్యపై అనుమానం కలిగిన భర్త కత్తెరతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఘటన కలకలం రేపింది. వివరాల ప్రకారం, జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం స్తంభంపెల్లి గ్రామానికి చెందిన సూర అశోక్ అనే వ్యక్తి నాలుగు సంవత్సరాల క్రితం కోట అనితను వివాహం చేసుకున్నాడు. ఇటీవలి కాలంలో భార్య ప్రవర్తనపై అనుమానం పెంచుకున్న అశోక్, శనివారం చింతగూడ గ్రామానికి వచ్చి, ఇంట్లో వాగ్వాదం జరుగుతుండగా బీడీ కత్తెరతో అనిత మెడ, తలపై పొడిచి తీవ్రంగా గాయపరిచాడు. ఆకస్మికంగా జరిగిన ఈ దాడితో రక్తమోడిన అనితను కుటుంబ సభ్యులు వెంటనే లక్షెటిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆమెకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై జన్నారం పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై గొల్లపల్లి అనూష తెలిపారు. భర్తపై హత్యాయత్నం కేసు నమోదు చేసి, అదుపులోకి తీసుకునే చర్యలు చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. స్థానికులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, మహిళా భద్రతపై ఆందోళన వ్యక్తం చేశారు.

# అంబులెన్సుల నిర్వహణ కూడా సొంతవారికేనా

**అనుభవం లేని వారికి ఎలా అప్పగిస్తారు: విడుదల రజని**

**అమరావతి,అక్టోబరు25 (జై భీమ్ న్యూస్):**

108, 104ల నిర్వహణ కాంట్రాక్టును టీడీపీ నేతకు కట్టబెట్టటంపై కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి విడదల రజని మండిపడ్డారు. ఎలాంటి అనుభవం లేని సంస్థకు ప్రజల ప్రాణాలు కాపాడే అంబులెన్స్ల బాధ్యత అప్పగిస్తారా అంటూ ఎక్స్ వేదికగా విడుదల రజిని నిలదీశారు. 108, 104లను కూడా టీడీపీ నేతలు ఆదాయ వనరుగా మార్చుకోవటం దారుణమన్నారు. తమ సంపదను పెంచుకోవటానికి ఆంధ్రుల లైఫ్ లైన్ లాంటి 108, 104లను వాడుకుంటున్నారంటూ విడుదల రజిని దుయ్యబట్టారు. 'వైఎస్సార్సీపీ హయాంలో ఆ అంబులెన్సుల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాం. కానీ టీడీపీ ప్రభుత్వం వాటిని తమ సంపాదన కోసం వాడుకుంటోంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వ కాలంలో అనేక కొత్త అంబులెన్సులను తెచ్చాం. సాంకేతికంగా కూడా వాటిని మరింత అభివృద్ధి చేసి 24ది7 అందుబాటులో ఉంచాం. ప్రజల ఆరోగ్యం కోసం ఎన్నో మేళ్లు చేశాం. ఆ అంబులెన్సుల ద్వారా పల్లెలు, పట్టణాల్లోని ప్రజలకు అత్యసవర పరిస్థితుల సమయంలో ప్రాణాలు కాపాడటానికి వీలయింది. ఇప్పుడు టీడీపీ కూటమి ప్రభుత్వం ఆ అంబులెన్సుల కాంట్రాక్టును భవ్య హెల్త్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్కు అప్పగించారు.

# లిహట్టహాసంగా ముగిసిన కేయూ ఇంటర్ కాలేజ్యేట్ క్రీడలు




**జై భీమ్ న్యూస్, (కే.యూ క్యాంపస్)**

కాకతీయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల రెండవ దఫా క్రీడలు కాకతీయ యూనివర్సిటీ మైదానంలో అట్టహాసంగా ముగించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథులుగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ రామచంద్రం, ప్రొఫెసర్ మనోహర్, ప్రిన్సిపల్ యూనివర్సిటీ కాలేజ్ అదే విధంగా స్పోర్ట్స్ బోర్డ్ సెక్రటరీ ప్రొఫెసర్ వై.వెంకయ్య ప్రొఫెసర్ ఈసం. నారాయణ, డాక్టర్ టి.ఆశీర్వాదం పాల్గొనడం జరిగిం.ది దీనికి ఆర్గనైజింగ్ సెక్రటరీగా డాక్టర్. ఎస్. కుమారస్వామి, వ్యవరించారు అదేవిధంగా మొత్తం ఐదు క్రీడలలో ఖో ఖో. మొదటి బహుమతి యూ.సి.పి.ఈ,కే.యూ. రెండవ బహుమతి కే.జీ.సీ హనంకొండ. బాల్ బ్యాడ్మింటన్ మొదటి బహుమతి వీ.సీ.పీ.ఈ, బొల్లికంట రెండవ బహుమతి టీ.జీ. టీ. ఆర్ డీ.సీ మంగూరు .హ్యాండ్ బాల్ మొదటి బహుమతి జీడీసీ నర్సంపేట రెండవ బహుమతి.ఎస్. ఆర్ అండ్ బి.జి.ఎన్.ఆర్ ఖమ్మం సాఫ్ట్బాల్ మొదటి బహుమతి యూ.ఏ.ఎస్. సి హన్మకొండ రెండవ బహుమతి మిమ్స్ మంచిర్యాల క్రాస్ కంట్రీ మొదటి బహుమతి కేజీసీ హన్మకొండ రెండవ బహుమతి ఎస్.ఆర్, బి.జి.ఎన్.ఆర్ ఓవరాల్ ఛాంపియన్షిప కేజీసీ హన్మకొండ. కళాశాలలో విజేతలుగా నిలయడం జరిగింది ఇందులో దాదాపు 500 మంది విద్యార్థులు ఉమ్మండి. వరంగల్.ఖమ్మం. ఆదిలాబాద్ జిల్లాల నుండి పాల్గొనడం జరిగింది. క్రీడలతోపాటు కాకతీయ యూనివర్సిటీ జట్టును కూడా ఎంపిక జరిగాయని ఆర్గనైజేషన్ సెక్రటరీ డాక్టర్ ఎస్.కుమారస్వామి తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కార్తికేయ. యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. సోమన్న సెక్రటరీ డాక్టర్ కే. సునీల్ రెడ్డి కమిటీ సభ్యులు వివిధ కళాశాల నుంచి వచ్చిన ఫిజికల్ డైరెక్టర్స్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# చాదర్ఘాట్లో స్నాచింగ్

**డిసిపిపై దాడికి దిగిన స్నాచర్**
**కాల్పులు జరపడంతో దొంగకు గాయాలు**

**హైదరాబాద్,అక్టోబరు25 (జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ మహానగరంలో తాజాగా కాల్పుల కలకలం చోటుచేసుకుంది. చాదర్ఘాట్ ప్రాంతంలో సెల్ఫోన్ స్నాచింగ్కు పాల్పడుతున్న ఓ దొంగను పట్టుకునే ప్రయత్నంలో ఈ ఘటన జరిగింది. ఈ సంఘటనలో సౌత్ ఈస్ట్ డీసీపీ చైతన్యపై దొంగ కత్తితో దాడికి యత్నించగా.. డీసీపీ స్వయంగా కాల్పులు జరిపారు. సెల్ఫోన్ స్నాచింగ్ చేస్తున్న దొంగను పట్టుకోవడానికి డీసీపీ చైతన్య ప్రయత్నించారు. ఈ సమయంలో ఆ దొంగ డీసీపీ చైతన్యపై కత్తితో దాడికి యత్నించాడు. ఈ తోపులాటలో డీసీపీ గన్మ్యాన్ కిందపడటంతో, డీసీపీ చైతన్య వెంటనే గన్మ్యాన్ వద్ద ఉన్న ఆయుధాన్ని తీసుకొని సెల్ఫోన్ స్నాచర్పై కాల్పులు జరిపారు. డీసీపీ చైతన్య ఆ దొంగపై రెండు రౌండ్ల పాటు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో ఒక దొంగకు గాయాలు కావడంతో వెంటనే అతడిని నాంపల్లి ఆసుపత్రికి తరలించారు. మరొకరు తప్పించుకున్నారు. ఈ ఘటనలో డీసీపీతో పాటు మిగతా సిబ్బంది క్షేమంగా బయటపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సిపి సజ్జన్నార్ ఫోటోతో సైబర్ మోసాలు

హైదరాబాద్,అక్టోబరు25 (జై భీమ్ న్యూస్): హైదరాబాద్ సీపీ సజ్జనార్ ఫొటోలతో నేరగాళ్లు సైబర్ మోసాలకు పాల్పడుతున్నారు. వాట్సప్లో సజ్జనార్ ఫొటో డీపీగా పెట్టుకొని సందేశాలు పంపుతున్నారు. ఈ విషయం తన దృష్టికి రావడంతో ఆయన స్పందించారు. ముఖం చూసి మోసపోవద్దంటూ జాగ్రత్తలు చెప్పారు. వాట్సప్లో డీపీగా నా ఫొటోపెట్టి, తెలిసిన వాళ్లకు సందేశాలు పంపుతున్నారు. ఇవి నకిలీ ఖాతాలు, పూర్తిగా మోసపూరితమైనవి. ఇలాంటి సందేశాలకు స్పందించవద్దు. ఆ నెంబర్లను బ్లాక్ చేసి రిపోర్టు చేయండి. సైబర్ నేరగాళ్లకు మీ వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దు. డబ్బులు అడిగితే పంపొద్దని సజ్జనార్ పేర్కొన్నారు. నకిలీ వాట్సప్ ఖాతాల గురించి 1930కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని సూచించారు.

# అంబేద్కర్ విగ్రహం దగ్గర తేల్చుకుందాం..
# హరీశ్కు అడ్లూరి సవాల్

**కేబినెట్ను దండుపాళ్యం బ్యాచ్ అనడంపై మంత్రి అడ్లూరి ఫైర్**
**హరీశ్ రావుకు బహిరంగ చర్చకు సవాల్ విసిరిన మంత్రి**
**పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమన్న అడ్లూరి**

**జై భీమ్ న్యూస్, సిద్దిపేట**

రాష్ట్ర కేబినెట్ సమావేశంపై మాజీ మంత్రి హరీశ్ రావు చేసిన 'దండుపాళ్యం బ్యాచ్' వ్యాఖ్యలపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలన, రెండేళ్ల కాంగ్రెస్ పాలనపై బహిరంగ చర్చకు సిద్ధమా అంటూ హరీశ్ రావుకు ఆయన సవాల్ విసిరారు. హైదరాబాద్లోని అంబేద్కర్ విగ్రహం వద్దకు తాము వస్తామని, చర్చకు మీరు వస్తారా? అని సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేటలో శనివారం మీడియాతో మాట్లాడిన అడ్లూరి లక్ష్మణ్.. హరీశ్ రావు వ్యాఖ్యలు చాలా బాధ కలిగించాయన్నారు. "ఒక ఉద్యమ నాయకుడు అయి ఉండి కేబినెట్ను అలా సంబోధించడం సిగ్గుచేటు. 2004లో ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీలో హరీశ్ రావు మంత్రిగా పనిచేశారు, ఆ విషయం ఆయన మరవొద్దు. మా కేబినెట్ మీటింగ్ ప్రజల అవసరాల కోసమే... అంతే తప్ప, దండుపాళ్యంలా దోచుకోవడానికి కాదు" అని ఆయన స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడటం దారుణమన్నారు. ఒక మాజీ ఎమ్మెల్యేతో, తన భజన మండలితో తనను తిట్టించడం ఎంతవరకు సమంజసమని హరీశ్ను ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 20 నెలలు కూడా కాకముందే ఇంతగా టార్గెట్ చేయడం సరికాదన్నారు. దళిత ముఖ్యమంత్రి, ఇంటికో ఉద్యోగం లాంటి హామీలను బీఆర్ఎస్ నెరవేర్చిందా? అని నిలదీశారు. పదేళ్లలో ఒక్కరికైనా నియామక పత్రం ఇచ్చారా? అని అడిగారు. "ముఖ్యమంత్రిని, మంత్రులను ఏకవచనంతో మాట్లాడటం సరికాదు. బీఆర్ఎస్ చేసిన అప్పులకు వడ్డీలు కట్టుకుంటూనే మేము సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోతే ప్రజలే మాకు బుద్ధి చెబుతారు" అని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ను కేంద్రం ఎందుకు అమలు చేయడం లేదో రాష్ట్రంలోని ఇద్దరు కేంద్ర మంత్రులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. తనకు ఆస్తులు, ఫామ్ హౌస్ల కన్నా దళితుల ఆత్మగౌరవమే ముఖ్యమని, త్వరలో జరగనున్న జూబ్లీహిల్స్, గ్రామస్థాయి ఎన్నికల్లో ప్రజలు ఎవరికి మద్దతిస్తారో చూద్దామని అడ్లూరి లక్ష్మణ్ పేర్కొన్నారు.

# లారీని వెనకనుంచి ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**పల్నాడు,అక్టోబరు25 (జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో మరో బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం శ్రీనగర్ వద్ద బస్సు ప్రమాదం జరిగింది. ముందు వెళ్తున్న లారీని ఆర్టీసీ బస్సు వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో బస్సు డ్రైవర్ సహా ఐదుగురు ప్రయాణికులు గాయపడ్డారు. క్షతగాత్రులను దాచేపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మిర్యాలగూడ డిపోకు చెందిన పల్లె వెలుగు బస్సు దాచేపల్లికి వెళు ్తుండగా ప్రమాదం జరిగింది.

# రక్తదానం అలవర్చుకోవాలి: ఎస్పీ

**రాయచోటి,అక్టోబరు25 (జై భీమ్ న్యూస్):**

రక్తదానం అందరూ అలవాటు చేసుకోవాలని, ప్రమాద సమయంలో ఇది ఎందరికో ప్రాణాధారంగా నిలుస్తుందని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానం అలవర్చుకోవాలన్నారు. అన్నమయ్య జిల్లా పోలీసు కార్యాలయం ప్రాంగణంలో పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం మెగా వైద్య శిబిరం నిర్వహించారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి వైద్యాధికారులతో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. జిల్లాలోని పోలీసులు, అధికారులు వైద్య పరీక్షలు చేయించుకుని అవసరమైన మందులను ఉచితంగా పొందారు. రక్తదాన శిబిరంలో జిల్లా ఎస్పీ ధీరజ్, రాజంపేట ఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే, మదనపల్లి డీఎస్పీ మహేంద్ర, ఏఆర్ డీఎస్పీ శ్రీనివాసులు రక్తదానం చేశారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఎస్పీ తెలిపారు. ఇది నిరంతర ప్రక్రియ అన్నారు. ప్రతి ఒక్కరూ ఏదో ఒకరోజు రక్తం దానం చేయాలన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**మద్యం షాపుల డ్రాకు తొలగిన అడ్డంకులు**
**27న యధావిధిగా కలెక్టర్ల సమక్షంలో డ్రాలు**
**ఏర్పాట్లు చేసుకోవాలని ఎక్సైజ్ శాఖ ఆదేశాలు**

**హైదరాబాద్,అక్టోబర్25(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో మద్యం షాపుల డ్రాకు అడ్డంకులు తొలగిపోయాయి. వైన్ షాపుల డ్రాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో అక్టోబర్ 27న యధావిధిగా మద్యం షాపుల డ్రా ప్రక్రియను ఎక్సైజ్ శాఖ నిర్వహించనుంది. కాగా, వైన్ షాపుల కేటాయింపు కోసం గడువు ముగిసిన తర్వాత కూడా దరఖాస్తులు తీసుకున్నారని పేర్కొంటూ ఐదుగురు మద్యం వ్యాపారులు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై శనివారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ నెల 18వ తేదీ వరకు ఉన్న మద్యం టెండర్ల గడువును 23వ తేదీ వరకు పెంచారని పిటిషనర్ తరఫు న్యాయవాదాలు హైకోర్టుకు తెలిపారు. 23వ తేదీకి పెంచడం వల్ల ఐదువేలకు పైగా దరఖాస్తులు అదనంగా వచ్చాయని వివరించారు. ఇది తెలంగాణ ప్రోహిబిషన్ ఎక్సైజ్ యాక్ట్ నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ఆర్టికల్ 12 (5) ప్రకారం గడువు పెంచడానికి అవకాశం లేదని పిటిషనర్ తరఫు న్యాయవాది వివరించారు. ఈ నెల 23న జరగాల్సిన లక్కీ డ్రాను కూడా 27వ తేదీకి పొడిగించారని తెలిపారు. ప్రభుత్వం తరుపున అడిషనల్ అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపిస్తూ.. గడువు పెంచడం అనేది తెలంగాణ ప్రభుత్వ విధాన పరమైన నిర్ణయమని తెలిపారు. గడువు పెంచే అధికారం ప్రభుత్వానికి ఉంటుందని వివరించారు. ఇరు పక్షాల వాదనలు విన్న హైకోర్టు ప్రభుత్వ వాదనలతో ఏకీభవించింది. ఈ మేరకు మద్యం దుకాణాల డ్రా ప్రక్రియ నిర్వహించేందుకు ప్రభుత్వానికి అనుమతి ఇచ్చింది. హైకోర్టు నుంచి మద్యం షాపుల డ్రాకు అనుమతి రావడంతో డ్రా ప్రక్రియ ఏర్పాట్లను చేసుకోవాల్సిందిగా ఎక్సైజ్ కమిషనర్ హరికిరణ్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ ఆదేశాల మేరకు 27న మద్యం షాపుల డ్రాకు ఎక్సైజ్ శాఖ అధికారులు ఏర్పాట్లు మొదలుపెట్టారు. జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా సోమవారం ఉదయం 11 గంటలకు మద్యం షాపుల డ్రా ప్రకియ నిర్వహించ నున్నారు. కాగా, తెలంగాణలోని 2620 మద్యం షాపులకు 95,137 దరఖాస్తులు వచ్చాయి. మద్యం షాపులకు వచ్చిన దరఖాస్తులను డ్రా పద్ధతిలో ఎంపిక చేసి లైసెన్స్‌లు జారీ చేయనున్నారు. డ్రా ఏర్పాట్లను పూర్తి చేయాల్సిందిగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ సి. హరికిరణ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని మొత్తం 2,620 మద్యం షాపుల కోసం భారీ స్థాయిలో 95,137 దరఖాస్తులు వచ్చాయి. జిల్లాల వారీగా ఈ నెల 27న ఉదయం 11 గంటలకు దరఖాస్తుదారులు, ప్రజల సమక్షంలో జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా మద్యం షాపుల డ్రా ప్రక్రియ కొనసాగనుంది. ఈ డ్రా ద్వారా కొత్త లైసెన్స్‌దారుల ఎంపిక జరగనుంది. అదిలాబాద్‌లో 40 మద్యం షాపులకు 771 దరఖాస్తులు, కోమురం భీం అసిఫాబాద్‌లో 32 షాపులకు 680, మంచిర్యాలలో 73 షాపులకు 1712, నిర్మల్‌లో 47 షాపులకు 3002, జగిత్యాలలో 71 షాపులకు 1966, కరీంనగర్‌లో 94 షాపులకు 2730, పెద్దపల్లి 77 షాపులకు 1507, రాజన్న సిరిసిల్లలో 48 షాపులకు 1381, ఖమ్మంలో 122 షాపులకు 4430, కొత్తగూడెం 88 షాపులకు 3922, జోగులాంబ గద్వాలలో 36 షాపులకు 774, మహబూబ్‌నగర్‌లో 90 షాపులకు 2487, నాగర్‌కర్నూల్‌లో 67 షాపులకు 1518, వనపర్తిలో 37 షాపులకు 757, మెదక్‌లో 49 షాపులకు 1920, సంగారెడ్డి 101 షాపులకు 4432, సిద్దిపేటలో 93 షాపులకు 2782, నల్లగొండ 155 షాపులకు 4906, సూర్యపేట్‌లో 99 షాపులకు 2771, యాదాద్రి భువనగరిలో 82 షాపులకు 2776, కామారెడ్డి 49 షాపులకు 1502, నిజామాబాద్ 102 షాపులకు 2786, మల్కాజిగిరిలో 88 షాపులకు 5168, మేడ్చల్‌లో 114 షాపులకు 6063, సరూర్‌నగర్‌లో 134 షాపులకు 7845, శంషాబాద్‌లో 100 షాపులకు 8536 వికారాబాద్ 59 షాపులకు 1808, జనగామాలో 47 షాపులకు 1697, భూపాలపల్లి 60 షాపులకు 1863, మహబూబబాద్‌లో 59 షాపులకు 1800, వరంగల్ రూరల్‌లో 63షాపులకు 1958, వరంగల్ అర్బన్‌లో 65 షాపులకు 3175 దరఖాస్తులు వచ్చాయి.ద

# కవిత అవినీతి వ్యాఖ్యల ఆధారంగా చర్యలు

**నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో బల్మూరి ఫిర్యాదు**

**హైదరాబాద్,అక్టోబరు25 (జై భీమ్ న్యూస్):**

మాజీ ఎమ్మెల్సీ కవిత గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవకతవకలపై చేసిన ఆరోపణల విషయంలో కాంగ్రెస్ ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూర్ వెంకట్ నారాయణగూడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సెప్టెంబర్ 2న కవిత చేసిన ఆరోపణలపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని కోరుతూ ఆయన ఈ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిర్యాదు అనంతరం ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్ మీడియాతో మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అవినీతి జరిగినట్లు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కుమార్తె అయిన ఎమ్మెల్సీ కవిత స్వయంగా ఆరోపించారని గుర్తు చేశారు. ఓ నలుగురు వ్యక్తులు కేసీఆర్‌కు తెలియకుండానే రాష్ట్ర సంపదను రాబందుల్లా దోచేశారని కవిత ఆధారాలతో ఆరోపించారు అని వెంకట్ పేర్కొన్నారు. ఇదే అంశంపై నారాయణగూడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరామని అన్నారు. గత ప్రభుత్వంలో దోచుకున్న సొమ్మును రాబట్టి వాటితో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేస్తాము అని బల్మూర్ వెంకట్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు బాకీ పడినట్లు బీఆర్ఎస్ 'బాకీ కార్డుల' ఆరోపణలతో ప్రచారం చేస్తుండటంపై వెంకట్ మండిపడ్డారు. నిజానికి రాష్ట్రాన్ని పదేళ్లు దోచుకుతిన్నది అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వమేనని.. వారు దోచుకున్న ఆ అవినీతి సొమ్ము వెలికి తీస్తే రాష్ట్ర ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆయన స్పష్టం చేశారు. కవిత ఆరోపణలపై పూర్తిస్థాయిలో విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు.

# ఔటర్ వద్ద బోల్తా పడ్డ ట్రావెల్స్ బస్సు

హైదరాబాద్,అక్టోబరు25 (జై భీమ్ న్యూస్): హైదరాబాద్‌లో మరో ప్రైవేట్ బస్సు బోల్తా పడింది. పెద్ద అంబర్‌పేట్ ఔటర్ రింగ్ రోడ్డు దగ్గర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడగా, ప్రమాద సమయంలో బస్సులో 20 మంది ప్రయాణికులు ఉన్నట్లు తెలుస్తుంది. మియాపూర్ నుంచి గుంటూరు వెళ్తుండగా నియో గో ట్రావెల్స్ బస్సు ఔటర్ రింగ్ రోడ్డుపై నుంచి సర్వీస్ రోడ్డుపై నుంచి కిందకు దిగుతుండగా బోల్తా పడింది. అయితే, పఠాన్‌చెరువు దగ్గర ఔటర్ రింగ్ రోడ్డు ఎక్కి, పెద్ద అంబర్‌పేట్ వద్ద కిందికి దిగుతున్న సమయంలో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఇక, ఈ ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానికులు, ఔటర్ రింగ్ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో గాయపడిన ప్రయాణికులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నారు.

# ప్రజాసమస్యలను గాలికి వదిలేసిన కూటమి

**గాడి తప్పిన చంద్రబాబు ప్రభుత్వం**
**జేబులు నింపుకునే పనిలో మంత్రులు**
**వైకాపా అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకరరావు**

**అమరావతి,అక్టోబరు25 (జై భీమ్ న్యూస్):**

సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందని, రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందని వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి, అధికార ప్రతినిధి జూపూడి ప్రభాకరరావు మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు బాటలోనే మంత్రులు పయనిస్తున్నారని, ప్రజల గురించి ఆలోచించడం మానేసి తమ జేబులు నింపుకునే కార్యక్రమంలో వారు బిజీగా ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఒకవైపు శాంతిభద్రతలు నిర్వీర్యమయ్యాయి.. మరో వైపు ప్రజారోగ్యం పడకేసింది, ఇంకోవైపు ప్రకృతి వైపరీత్యాలతో రైతులు కుదేలవుతున్నారని, అయినా కూడా ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా అనిపించడం లేదని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో ప్రభుత్వం అనేది కుప్పకూలి పోయింది. మోస్ట్ సీనియర్ అంటూ డబ్బాలు కొట్టుకునే చంద్రబాబు అత్యంత దారుణమైన, దుర్మార్గ పాలన సాగిస్తున్నాడు. సమకాలీన రాజకీయాల్లో ఇంతటి దరిద్రమైన పరిపాలనను ప్రజలెవ్వరూ చూసి ఉండరు. ఈ ప్రభుత్వంలో జనానికి జ్వరాలు వస్తే నేనేం చేయాలని ఒక మంత్రి అంటారు, లా అండర్ ఆర్డర్ లేదంటే.. మరొక మంత్రి నేనేమైనా లాఠీ పట్టుకోవాలా? తుపాకీ పట్టుకోవాలా? అని మండిపడతారు.అన్ని సమస్యలూ మా శాఖలోనే వచ్చేశాయి, మేమే చేయలేకపోతున్నామని మరొక మంత్రి అంటాడు.డబ్బుల్లేవు... మేం మెడికల్ కాలేజీలు ఎలా కట్టాలి? అని మరొక మంత్రి మాట్లాడతాడు. మంత్రులే ఇలా మాట్లాడితే ఇక ప్రజల సమస్యలను కింది స్థాయిలో పట్టించుకునే వారు ఎవరూ? ఎవరికైనా బాధ్యత అనేది ఉందా? మంత్రులు ఇలా మాట్లాడుతున్నారంటే.. ఇవి వారి మాటలుగా మనం చూడాల్సిన అవసరంలేదు. ఆయా సందర్భాల్లో ముఖ్యమంత్రి ఇంటర్నెల్‌గా ఏం మాట్లాడుతున్నాడో? ఆ మాటలే వీరి నోటినుంచి కూడా వస్తున్నాయి. ఇలా వ్యవస్థలను చంద్రబాబు పూర్తిగా గాలికి వదిలేశారని అన్నారు. ఒక వైపు పీహెచ్‌సీ డాక్టర్ల ఆందోళనతో గ్రామస్థాయిలో వైద్య సేవలు కుటుంపడ్డాయి. మరోవైపు ఆరోగ్య శ్రీ బకాయిలతో, నెట్‌వర్క్ ఆసుపత్రులు వైద్యసేవలు నిలిపివేయడంతో పేదరోగుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. లక్షల మంది ప్రాణాలతో ఈ ప్రభుత్వం చెలగాటం ఆడుతోంది. ఇంకోవైపు ఆస్పత్రుల్లో దూదికి కూడా దిక్కు లేకుండా పోయింది. మరోవైపు విలేజ్ క్లినిక్స్‌ను నిర్వీర్యం చేశారు. ప్రజలకు అత్యంత అవసరమైన ఒక్క ఆరోగ్య రంగంలోనే ప్రస్తుతం ఇన్నిరకాల సమస్యలు ఉన్నాయి. వీటిని సత్వరం పరిష్కరించాల్సిన మంత్రి ఎదురుదాడి చేస్తున్నాడు. హేళనగా మాట్లాడుతున్నాడు. రాజకీయం చేస్తున్నాడు. కాని ప్రజలకు వైద్య సేవలను అందించడంలో మాత్రం శ్రద్ధచూడంలేదు. పౌరుల ప్రాణాలు రక్షించలేని ఈ ప్రభుత్వాన్ని ఏమంటారు? అలాంటి పనికిమాలిన ప్రభుత్వంగా మార్చిన ముఖ్యమంత్రిని, ఆయన మంత్రులను ఏమంటారని ప్రశ్నించారు. రెడ్ బుక్ రాజ్యాంగం పేరు చెప్పి? పొలిటికల్ గవర్నెన్స్ పేరు చెప్పి, వీధికో రౌడీని, అరాచకవాదిని తయారు చేశారు. మొన్న తునిలో ఘటన చూసినా.. మరో చోట చూసినా.. దీనికి కారణం ఈ రెడ్ బుక్ రాజ్యాంగం, పొలిటికల్ గవర్నెన్సే. ఇందులో ఎవరో ఒకర్ని పట్టుకుని, లేపేసి, ఖబడ్దార్ అంటూ ప్రచారంచేసుకుని, చేతులు దులుపుకుంటున్నారు. మరి మిగతా వారి సంగతి ఏంటి? లా అండ్ ఆర్డర్ సక్రమంగా నిర్వహించలేని ఈ ప్రభుత్వాన్ని ఏమంటారు? ఈ రాష్ట్రంలో విచ్చలవిడిగా నడుస్తున్న పేకాట శిబిరాలు, సివిల్ పంచాయతీలపై డిప్యూటీ సీఎం నేరుగా డీజీపీకి కంప్లైంట్ చేశాడు. అంటే ఈ రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో దీనికి నిదర్శనం. పైగా ఈ రాష్ట్ర డిప్యూటీ స్పీకర్ తమ ప్రాంతంలో పేకాట సర్వసాధారణమే అంటూ సమర్థించుకోవడాన్ని ఏమనుకోవాలి? ఈ రాష్ట్రంలో పేకాట క్లబ్బులు, లిక్కర్ షాపుల అభివృద్ధి తప్ప మరేమీ జరగలేదు. నేరుగా మీ ప్రభుత్వంలో ఉన్న ఒక డిప్యూటీ సీఎం పేకాట క్లబ్బులు నడుస్తున్నాయి, వాటిని అడ్డుకోలేకపోతున్నారని ఏకంగా డీజీపీకి ఫిర్యాదు చేస్తే.. సీఎంగా చంద్రబాబు తల ఎక్కడపెట్టుకోవాలన్నారు. మరోవైపు తిరువూరులో తెలుగుదేశం పార్టీకి చెందిన ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు ఏకంగా ఎంపీ కేశినేని చిన్ని అక్రమంగా మైనింగ్ చేస్తున్నాడని, ఇసుక ఎత్తుకు పోతున్నారని, డబ్బులు పంచి కౌన్సిలర్లను కొనుగోలు చేశారని ఏకంగా పెద్ద అవినీతి బాగోతం బయటపెట్టారు. తన అసెంబ్లీ సీటు కోసం కోట్ల రూపాయలు ఇచ్చానంటూ సాక్ష్యాలు చూపించాడు. ఇంత బాగోతం బయటపెట్టినా? ప్రభుత్వం ఏమీ జరగనట్టు ఉందన్నారు. -ూష్ట్ర ముఖ్యమంత్రి విమాన మెక్కి దుబాయ్ పోతారు. మరొక షాడో సీఎం నారా లోకేష్ విమానమెక్కి సూటు, బూటు వేసుకుని ఆస్ట్రేలియాలో తిరుగుతాడు. ఇంకొకరు డిప్యూటీ సీఎంగా ఉండి కూడా ఎక్కడున్నాడో తెలియదు. భారీ వర్షాల వల్ల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఖరీఫ్ సీజన్ చివరది దశకు వచ్చిన వరి దెబ్బతింది. పత్తిరైతులు నిండా మునిగారు. ఉల్లిరైతులు ఏడుస్తున్నారు. ఇలా ప్రతి చోటా ఇవే ఇబ్బందులు. రబీ సీజన్‌కు విత్తన సరఫరాపై ఇప్పటివరకూ ఉలుకూ పలుకూ లేదు. మరోవైపు ప్రతివారం అల్పపీడనమో, వాయుగుండమో వస్తోంది, ఇంకోవైపు తుపాను రాబోతోంది. ఇలాంటి అత్యంత ముఖ్యమైన అంశాల్లో ప్రభుత్వం ఏంచేస్తోంది? అసలు వ్యవసాయశాఖ మంత్రి పనిచేస్తున్నారా? అని నిలదీసారు. చంద్రబాబు తానేదో పెద్ద విజనరీనంటూ, రాష్ట్రాన్ని పరుగులు పెట్టిస్తానని చెప్పుకుంటూ గతంలో మేం అమలు చేసిన అన్ని విధానాలన్నింటినీ ఆపేశారు. ఉచిత పంటల బీమా రద్దుచేశారు. ఆర్బీకేలు నిర్వీర్యం చేశారు. సున్నా వడ్డీ పంటరుణాలు నిలిపేశారు. ఆయన కొత్తగా ఏమీ చేయడం లేదు సరికదా? సరైన గిట్టుబాటు ధరలు ఇవ్వకుండా రైతుల గొంతు కోశారు. వందలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. కర్నూలు బస్సు దగ్ధం ఘటనకు కారణమైన బైక్ ను నడిపిన యువకుడు ప్రమాదానికి ముందు ఆ ప్రాంతంలోని బెల్ట్ షాప్‌లో అర్ధరాత్రి మద్యం సేవించి, బైక్ నడపడం వల్లే ఈ దుర్ఘటన జరిగినట్లు వార్తలు వస్తున్నాయి. అర్ధరాత్రి వరకు బెల్ట్‌షాప్‌ల్లో మద్యం విక్రయాలు జరుపుతుండటం వల్ల నేడు ఒక భయంకరమైన ప్రమాదానికి కారణమైందనే ప్రశ్నలకు ఈ ప్రభుత్వం సమాధానం చెప్పాలని జూపూడి అన్నారు.




# కర్నూలు బస్సు ప్రమాద ఘటన

## వైరల్‌గా మారిన బైకర్ సిసి టీవి ఫుటేజ్

**కర్నూలు,అక్టోబరు25 (జై భీమ్ న్యూస్) :**

కర్నూలు జిల్లాలో జరిగిన బస్సు ప్రమాదం ఘటనలో బైకర్ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారిపోయింది.. బైక్‌ను బస్సు ఢీకొనడం.. కొంత దూరం అలాగే లాక్కెళ్లడంతో.. బైక్‌లో మంటలు.. ఆ తర్వాత బస్సులో మంటలు చెలరేగడంతోనే ప్రమాదం జరిగిందని అంచనా వేస్తున్నారు.. అయితే, ఈ బస్సు ప్రమాద ఘటనలో కీలక విషయాలు వెలుగు చూస్తున్నాయి.. ఇప్పటికే ప్రమాదానికి గురైన బస్సును నడిపిన డ్రైవర్ మిరియాల లక్ష్మయ్యను అరెస్ట్ చేశారు.. ఫేక్ సర్టిఫికెట్లతో హెవీ వెహికల్ లైసెన్స్ పొందినట్టు గుర్తించారు.. మరోవైపు.. ఇప్పుడు బైకర్ శివశంకర్ వీడియో వైరల్ అవుతోంది.. ఈ ప్రమాదానికి ముందు స్థానికంగా ఉన్న పెట్రోల్ బంక్‌లోకి బైక్‌పై శివశంకర్ వెళ్లిన వీడియో వైరల్‌గా మారింది.. పెట్రోల్ కొట్టించుకునేందుకు పెట్రోల్ బంక్‌కు వెళ్లాడు శివశంకర్.. అతడితోపాటు మరో యువకుడు బైక్ వెనకాల ఉన్నాడు.. అయితే, తిరిగి పెట్రోల్ బంక్ నుంచి వెళ్లిపోతున్న సమయంలో మాత్రం శివశంకర్ ఒకడే బైక్‌పై ఉన్నాడు. అంతేకాదు. ఆ సమయంలో శివశంకర్ మద్యం మత్తులో ఉన్నట్లుగా దృశ్యాలను చూస్తే అర్థమవుతోంది.. పెట్రోల్ బంక్ నుంచి బైక్‌పై వెళ్తోన్న సమయంలో.. బైక్‌పై ఉన్న శివశంకర్ తూలినట్టు.. ఆ బైక్ కూడా స్కిడ్ అయినట్టు కనిపిస్తోంది.. ఆ తర్వాత బైక్ హైవే మీదకు రావడం.. ఆ తర్వాత ప్రమాదానికి కారణమైనట్టుగా భావిస్తున్నారు.. ఈ ప్రమాదంలో బస్సులో 19 మంది సజీవదహనం కాగా.. శివశంకర్ కూడా ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే..

# హైదరాబాద్‌లో మారిన వాతావరణం

**పులచోట్ల దంచికొట్టిన వర్షంతో జలమయం**

**హైదరాబాద్,అక్టోబరు25 (జై భీమ్ న్యూస్):**

భాగ్యనగరంలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం కాస్త ఎండగా ఉన్నా, అంతలోనే ఆకాశం మేఘావృతం కావడంతో ఉన్నట్టుండి వర్షం కురిసింది. నగరంలోని పలు ప్రాంతాల్లో వాన దంచికొట్టింది. బోరబండ, రెహమాత్ నగర్, యూసఫ్ గూడా, ఎర్రగడ్డ ప్రాంతాలలో వర్షం కురిసింది. అలాగే, కోఠి, బషీర్ బాగ్, హిమాయత్ నగర్ పరిసర ప్రాంతాలలో మోస్తారు వర్షపాతం నమోదైంది. అలాగే నగరంలోని ప్రధాన ప్రాంతాలైన మాదాపూర్, హైటెక్ సిటీ, గచ్చిబౌలి, కొండాపూర్, రాయదుర్గం, హఫీజ్‌పేట్‌లో భారీ వర్షం పడింది. మియాపూర్, చందానగర్, బీహెచ్‌ఈఎల్, మదినగూడ, నిజాంపేట్, బాచుపల్లి, దుండిగల్, మల్లంపేట ప్రాంతాల్లో కూడా పెద్ద ఎత్తున వర్షం కురిసింది. దీంతో రోడ్లపై ఎక్కడికక్కడ వర్షపు నీరు నిలిచిపోవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇక పలు ప్రాంతాలలో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. అల్ప పీడనం కారణంగా నగరంలో ఒకటి లేదా రెండు రోజుల పాటు వర్షం కురిసే అవకాశం ఉంది. దీంతో అధికారులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# వేతనాల చెల్లింపుపై ఆర్థికశాఖ కీలక నిర్ణయం

**పోర్టల్‌లో వివరాలు నమోదు చేస్తేనే జీతాల చెల్లింపు**

**హైదరాబాద్,అక్టోబర్25(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో ఉద్యోగుల వేతనాల చెల్లింపుపై ఆర్థికశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. మంత్రివర్గ నిర్ణయానికి అనుగుణంగా ఉద్యోగులు, సిబ్బంది కచ్చితంగా ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ (ఐఎఫ్ఎంఐఎస్)కు ఆధార్ లింక్ చేయాల్సిందేనని ఆదేశించింది. ఈ అర్ధరాత్రి వరకు అందరూ ఆధార్ లింక్ చేయాలని స్పష్టం చేసింది. లేదంటే వేతనాలు నిలిచిపోతాయని స్పష్టం చేసింది. అన్ని శాఖల్లో కలిపి శాశ్వత, తాత్కాలిక ఉద్యోగులు మొత్తం 10.14 లక్షల మంది ఉన్నారు. వీరందరి పేర్లు, హోదా, ఆధార్, ఫోన్ నంబర్లు తదితర వివరాలన్నీ ప్రతి నెల 10 వరకు ఆర్థికశాఖ నిర్వహణ పోర్టల్ లో నమోదు చేయాలని గత నెలలో ఉత్తర్వులు జారీ చేసింది. కానీ ఈ నెల 16 వరకు సగం మంది వివరాలు కూడా నమోదు చేయలేదు. ఈ క్రమంలో వివరాలివ్వనివారి జీతాల బిల్లులు ఈ నెలలో ఆమోదించేది లేదని ఆర్థికశాఖ హెచ్చరించింది. ఉద్యోగుల సమగ్ర వివరాలన్నీ లేకపోవడంతో కొన్నిచోట్ల అక్రమాలు జరుగుతున్నాయని ప్రభుత్వానికి ఫిర్యాదులందుతున్నాయి. కొన్ని కార్యాలయాల్లో తాత్కాలిక ఉద్యోగులు మానేసినా, అనధికారికంగా సుదీర్ఘ సెలవులో వెళ్లినా వారి పేర్లతో వేతనాలు డ్రా చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పేరు, ఆధార్, సెల్ నంబర్లతో పోల్చిచూస్తే ఎంత మంది ఉద్యోగులు ఉన్నారనే స్పష్టమైన వివరాలు అందుతాయని భావించి వివరాలు పంపాలని కోరగా పలు కార్యాలయాలు స్పందించడం లేదు. ఈ క్రమంలో మరోమారు ఆర్థిక శాఖ గట్టి హెచ్చరికలు జారీ చేసింది.

# తిరుమలలో ఎడతెరిపిలేకుండా వర్షం

**తిరుపతి,అక్టోబర్25(జై భీమ్ న్యూస్) :**

అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటికే విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. తిరుమలలో వారం రోజులుగా ఎడతెరిపి ఇవ్వకుండా కురుస్తున్న వర్షాలతో భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మరోవైపు.. జలాశయాలలో బారీగా నీరు వచ్చి చేరుతోంది. ఇప్పటికే గోగర్భం డ్యామ్ నిండిపోవడంతో అధికారులు గేట్లు ఎత్తేశారు. ముంపు ముప్పు దృష్ట్యా.. లోతట్టు ప్రాంతాల గ్రామాలను అప్రమత్తం చేశారు. ఇదిలావుంటే తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. శ్రీవారి దర్శనానికి 20 కంపార్టుమెంట్లో భక్తులు వేచి ఉన్నారు. సర్వదర్శనానికి 12 గంటలు, ప్రత్యేక దర్శనానికి 5 గంటల సమయం పడుతోంది. నిన్న(శుక్రవారం) శ్రీవారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 71,110గా ఉంది. తలనీలాలు సమర్పించిన భక్తులు 25,695 మంది. శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.89 కోట్లు. ఆగ్నేయ బంగాళాఖాతంలో రేపు తీవ్ర వాయుగుండంగా బలపడనుంది. జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. అలాగే.. ప్రకాశం, నెల్లూరు,తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు, మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురవొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు.


# వైద్యురాలి ఆత్మహత్యపై దర్యాప్తు

**తొలుత ఫిర్యాదుపై ఎందకు స్పందించలేదు**
**బిజెపి ప్రభుత్వ తీరుపై కాంగ్రెస్ ఎదురుదాడి**

**ముంబై,అక్టోబర్25(జై భీమ్ న్యూస్) :**

మహారాష్ట్రలో ఓ మహిళా వైద్యురాలి (26) ఆత్మహత్య సంచలనంగా మారింది. సతారా జిల్లా ఆస్పత్రిలోనే వైద్యురాలు ఆత్మహత్య చేసుకుంది. ఆత్మహత్యకు ముందు నాలుగు పేజీల సూసైడ్ నోట్ రాసిపెట్టింది. ఎస్ఐ గోపాల్ బద్నే తనను శారీరకంగా, మానసికంగా వేధించాడని ఆరోపించింది. ఐదు నెలల్లో పలుమార్లు తనపై అత్యాచారం చేశాడని ఆరోపించింది. అతడి వేధింపుల వల్లే తాను ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు తెలిపింది. పై అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని బాధితురాలు వాపోయింది. ఇక సూసైడ్ నోట్‌లో అనేక సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఓ ఎంపీ, అతడి సహాయకుల నుంచి తీవ్రమైన బెదిరింపులు వచ్చాయని ఆరోపించింది. ఇక వైద్య పరీక్షలకు తీసుకురాకుండానే నిందితులకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు జారీ చేయాలంటూ పోలీసులు పదేపదే తనపై ఒత్తిడి తెచ్చారని తెలిపింది. అందుకు నిరాకరించడంతో ఎస్ఐ గోపాల్ బద్నేతో పాటు మరికొందరు పోలీసు అధికారులు తనను వేధింపులకు గురిచేశారని ఆరోపించింది. ఇక ఎస్ఐ గోపాల్ బద్నే తనపై ఐదు నెలలుగా అత్యాచారం చేస్తున్నాడని.. పైగా మానసికంగా, శారీరకంగా హింసించాడని వాపోయింది. ఇంటి యజమాని కుమారుడు ప్రశాంత్ బంకర్‌పై కూడా ఇవే రకమైన ఆరోపణలు వైద్యురాలు చేసింది. సూసైడ్ నోట్





ఆధారంగా ఎస్ఐ గోపాల్ బద్నే, ఇంటి యజమాని కుమారుడు ప్రశాంత్ బంకర్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే విచారణలో ఎస్ఐ గోపాల్ బద్నే-వైద్యురాలు బంధువులేనని తేలింది. బంధువు ముసుగులో ఎస్ఐ.. వైద్యురాలిపై అఘాయిత్యానికి పాల్పడినట్లు గుర్తించారు. ప్రస్తుతం ఈ వ్యవహారం పొలిటికల్ టర్న్ తీసుకుంది. బీజేపీ కూటమి ప్రభుత్వం నిందితులను కాపాడుతోందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు నామ్‌దేవ్‌రావు ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో కీలక పోస్టు పెట్టారు. రక్షించాల్సి పోలీసులే.. వైద్యురాలిపై వేధింపులకు పాల్పడటాన్ని తప్పుబట్టారు. తొలుత ఆమె పై అధికారులకు ఫిర్యాదు చేసినప్పుడే ఎందుకు చర్యలు తీసుకోలేదని నిలదీశారు. రాష్ట్ర ప్రభుత్వం పదేపదే పోలీసులను రక్షిస్తోందని.. అందుకే దురాగతాలు పెరిగిపోయాయని విమర్శించారు. ఆరోపణలను బీజేపీ నాయకురాలు చిత్ర వాఘ్ ఖండించారు. ఇది సంఘటన దురదృష్టకరమని, ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుపుతామని హామీ ఇచ్చారు.

## కర్నూలు బస్సు ప్రమాదంతో అప్రమత్తం

**ఆర్‌టిఎ అధికారుల విస్తృత దాడులు**
**ప్రైవేట్ ప్రయాణానికి దూరంగా ప్రజలు**

**హైదరాబాద్,అక్టోబర్25(జై భీమ్ న్యూస్):**

కర్నూల్ బస్సు ప్రమాదం తరువాత ఆర్టీఏ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టారు. ఫిట్‌నెస్ లేని ప్రైవేటు బస్సులపై కొరడా ఝులిపిస్తున్నారు అధికారులు. నిబంధనలు పాటించని 12 బస్సులపై కేసులు నమోదు చేయడంతో పాటు.. 8 బస్సులను సీజ్ చేశారు. మరోవైపు కర్నూల్ ప్రమాదం తరువాత ప్రైవేటు బస్సుల యాజమాన్యాల్లో కూడా చలనం వచ్చినట్లు తెలుస్తోంది. ఫిట్‌నెస్ లేని బస్సులను పెద్ద ఎత్తున నిలిపివేస్తున్న పరిస్థితి. ముందుగా బుక్ చేసిన టికెట్లను కూడా ప్రైవేటు ట్రావెల్స్ రద్దు చేస్తున్నాయి. వీకెండ్ కావడంతో ప్రైవేటు ట్రావెల్స్‌లో ప్రయాణికులు భారీగా బుకింగ్ చేసుకున్నారు. అయితే ఫిట్‌నెస్ లేని బస్సులు, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బస్సులపై ఆర్టఏ చర్యలు తీసుకుంటున్న నేపథ్యంలో భారీగా బస్సులను యాజమాన్యాలు నిలిపివేస్తున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాలతో పాటు బెంగళూరులో కూడా ఆర్టీఏ అధికారులు భారీగా బస్సులను సీజ్ చేస్తున్నారు. తెలంగాణలో వారం రోజులు పాటు స్పెషల్ డ్రైవ్‌లు కొనసాగనున్నాయి. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులు పెద్ద ఎత్తున బుకింగ్‌లను రద్దు చేయడంతో ఆర్టీసీకి గిరాకీ పెరిగింది.

## ఇంటర్ విద్యావిధానంలో మార్పులు

**వచ్చే ఏడాది నుంచే అమల్లోకి కొత్త సిలబస్**
**ఫిబ్రవరి 18 నుంచి ఇంటర్ పరీక్షలు**

**హైదరాబాద్,అక్టోబర్25(జై భీమ్ న్యూస్):**

తెలంగాణలో ఇంటర్మీడియట్ పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. 2026 ఫిబ్రవరి 25 వ తేదీ నుంచి మార్చి 18 వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య శనివారం ప్రకటించారు. ఈ సందర్భంగా పలు కీలక విషయాలను ఆయన మీడియాకు తెలిపారు. ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్‌లో కూడా ల్యాబ్స్, ప్రాక్టికల్స్ ఎగ్జామ్స్ ఉంటాయని, ఇంగ్లీష్‌లో ఉన్నట్లుగానే మిగతా భాషల్లోనూ ప్రాక్టికల్స్ నిర్వహిస్తామని వెల్లడించారు. 12 ఏళ్ల తర్వాత ఇంటర్ సిలబస్‌లో మార్పులు జరగబోతున్నట్లు తెలిపారు. మ్యాథ్స్, ఫిజిక్స్ , కెమిస్ట్రీ, బోటనీ, జువాలజీ సిలబస్ మారబోతున్నట్లు ఇంటర్ బోర్డు కార్యదర్శి వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంటర్ విద్యా విధానంలో మార్పులతో పాటు పరీక్షల తేదీలను ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య విడుదల చేశారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో కూడా ల్యాబ్స్ , ప్రాక్టికల్ ఎగ్జామ్స్ ఉంటాయి.. అలాగే, ఇంటర్ సిలబస్ లోనూ మార్పులు చేసినట్లు ప్రకటించారు. 12 సంవత్సరాల తర్వాత మ్యాథ్స్, ఫిజిక్స్ కెమిస్ట్రీ, బొటనీ, జువాలాజీలో సిలబస్ లో మార్పులు జరిగాయని ప్రకటించారు. హ్యూమానిటీస్ సబ్జెక్టుల్లో యాక్టివిటీ బేస్డ్ సిలబస్ ఏప్రిల్ మొదటి వారంలో బుక్స్ అందుబాటులోకి వస్తాయని ఇంటర్ బోర్డు సెక్రటరీ వెల్లడించారు. అలాగే, కొత్త కోర్స్ కోర్స్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య చెప్పుకొచ్చారు. ఇంగ్లీష్ లో ఉన్నట్టు గానే మిగతా లాంగ్వేజెస్ లోనూ ప్రాక్టికల్స్ ఉంటాయి. ఇకపై 80 మార్కులు ఎక్స్‌టర్నల్, 20 మార్కులు ఇంటర్నల్ మార్కులుగా ఉంటాయన్నారు. ల్యాబ్ ప్రాక్టికల్స్ ప్రతి సంవత్సరం 15 మార్కుల చొప్పున నిర్వహించనున్నారు. అంతేకాకుండా, ఫిబ్రవరి 25వ తేదీ నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగనున్నట్లు ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు.

## ఎపి ప్రగతిలో కొత్త బాగస్వామ్యం

**ఆస్ట్రేలియా పర్యటనపై లోకేశ్**

**హైదరాబాద్,అక్టోబర్25(జై భీమ్ న్యూస్):**

ఆస్ట్రేలియాలో 7 రోజుల పర్యటనతో.. ఆంధ్రప్రదేశ్ ప్రగతి దిశగా కొత్త భాగస్వామ్యాలపై నమ్మకం కుదిరిందని ఏపీ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. నాలుగు నగరాల పర్యటనలో విశ్వవిద్యాలయాల సందర్శన, పారిశ్రామికవేత్తలతో భేటీలు జరిగాయని తెలిపారు. క్రీడలను శక్తిమంతమైన రంగంగా అభివృద్ధి చేసే అవకాశాలు విస్తారంగా ఉన్నాయన్నారు. భారతదేశం 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు సాగుతోందని చెప్పారు. ఈ సమయంలో, పరిశోధన, నైపుణ్యాభివృద్ధి, ఉద్యోగ శక్తి బలోపేతం కావడం కీలకమని పేర్కొన్నారు. ఈ పర్యటన ఫలాలు త్వరలోనే ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనకరమైన భాగస్వామ్యాలుగా మారతాయని లోకేశ్ ఆకాంక్షించారు.

## చొరబాటుదారులను ఉపేక్షించేది లేదు

### బీహార్ ప్రచారంలో అమిత్ షా స్పష్టీకరణ



**పాట్నా,అక్టోబర్25(జై భీమ్ న్యూస్) :**

బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ఖగడియా జిల్లాలో అధికార, ప్రతిపక్ష నేతలు నేడు పోటాపోటీ ప్రచార సభలు నిర్వహించారు. రాష్ట్రంలో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ను వ్యతిరేకించిందంటూ 'ఇండియా' కూటమిపై కేంద్రమంత్రి అమిత్ షా విరుచుకుపడ్డారు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తించి, వారి స్వదేశానికి తరలిస్తామన్నారు. బిహార్‌లో జంగల్‌రాజ్ తిరిగి వస్తుందా? లేదా రాష్ట్రం అభివృద్ధి మార్గంలో కొనసాగుతుందా? అనేది ఈ ఎన్నికలు నిర్ణయిస్తాయన్నారు. చొరబాటుదారులను కాపాడేందుకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్ని యాత్రలైనా నిర్వహించ నివ్వండి. ఏం చేసినా.. వారిని ఆయన రక్షించలేరు. ప్రతి ఒక్క చొరబాటుదారుడిని గుర్తిస్తాం. ఓటరు జాబితా నుంచి పేరును తొలగిస్తాం. వారి స్వదేశానికి పంపిస్తాం అని అమిత్ షా స్పష్టం చేశారు. ఆర్జేడీ చీఫ్ లాలూ ప్రసాద్ యాదవ్ కేవలం తన కుటుంబ ప్రయోజనాలపైనే దృష్టి సారించారని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం నీతీశ్‌కుమార్ మాత్రం రాష్ట్ర సమగ్రాభివృద్ధిని కాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఆర్జేడీ పాలనలో హత్యలు, దోపిడీలు తదితర అనేక నేరాలు యథేచ్ఛగా జరిగాయని, కానీ.. ఎన్డీయే హయాంలో నేరాల సంఖ్య గణనీయంగా తగ్గిందని చెప్పారు. జంగల్‌రాజ్ తిరిగి రావాలని రాష్ట్ర ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఇదిలావుంటే కేవలం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని, బిహార్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తెలిపారు. ప్రతిపక్ష కూటమి అధికారంలోకి వస్తే.. ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించేందుకు 20 రోజుల్లోపు చట్టం తీసుకొస్తామన్నారు. 20 నెలల్లో నియామకాలు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఖగడియాలోని గోగ్రీలో నిర్వహించిన ప్రచార సభలో ఆయన ఈమేరకు ప్రసంగించారు. బిహార్‌ను నంబర్ వన్‌గా మార్చేందుకు.. పెట్టుబడులు తీసుకురావడం, విద్యను ప్రోత్సహించడం, వైద్య సౌకర్యాలను మెరుగుపర్చడం అవసరమని పేర్కొన్నారు.



## కర్నూలు(ఘటనలో బైకర్ స్నేహితుడి విచారణ

**కర్నూలు,అక్టోబర్25(జై భీమ్ న్యూస్):**

కర్నూలు బస్సు ప్రమాదంపై పోలీసులు వేగంగా దర్యాప్తు చేస్తున్నారు. శివశంకర్ స్నేహితుడిని వారు గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం.. శుక్రవారం వేకువజామున స్నేహితుడు ఎర్రిస్వామితో కలిసి శివశంకర్ ద్విచక్ర వాహనంపై డోన్‌కు బయలుదేరాడు. వేమూరి కావేరి ప్రైవేటు ట్రావెల్స్ బస్సు ఢీకొట్టడంతో వారిద్దరు ఎగిరిపడ్డారు. ఘటనాస్థలిలోనే శివశంకర్ మృతి చెందగా.. ఎర్రిస్వామికి గాయాలయ్యాయి. దీంతో ఎర్రిస్వామి ఘటనాస్థలి నుంచి వెళ్లిపోయాడు. ప్రమాద ఘటనపై అతడిని పోలీసులు విచారిస్తున్నారు. హైదరాబాద్ నుంచి బెంగళూరు వెళ్తున్న వేమూరి కావేరి ట్రావెల్స్ బస్సులో శుక్రవారం వేకువజామున మంటలు చెలరేగాయి. శివశంకర్ ప్రయాణిస్తున్న బైక్‌ను బస్సు ఢీకొట్టడంతో అగ్నిప్రమాదం జరిగి 19 మంది సజీవ దహనమయ్యారు.

## మూసాపేట గూడ్స్‌షెడ్‌లో అగ్నిప్రమాదం

**భారీగా దగ్ధమైన లిక్కర్ నిల్వలు**

**హైదరాబాద్,అక్టోబర్25(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నగరంలోని మూసాపేట గూడ్స్ షెడ్ రోడ్డులో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. ఇండియన్ కంటైనర్స్ కార్పొరేషన్ డిపోలో ఫైర్ యాక్సిడెంట్ జరిగింది. గోదాంలో నిల్వ ఉంచిన రసాయన విభాగంలో మంటలు ఎగిసిపడ్డాయి. కార్పొరేషన్ గోదాంలో ఉన్న లిక్కర్ నిల్వ ప్రాంతంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి 6 ఫైర్ ఇంజన్లు చేరుకుని,నలువైపుల నుంచి మంటలను ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది ప్రయత్నించారు. మంటల్లో పెద్ద ఎత్తున లిక్కర్ దగ్ధమైనట్లు అధికారులు గుర్తించారు. కోట్ల రూపాయల్లో ఆస్తి నష్టం వాటిలినట్టు గుర్తించారు. ఈ అగ్నిప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## నార్సింగ్‌లో హిట్ అండ్ రన్ కేసు

**కారు ఢీకొనడంతో వ్యక్తి మృతి**

**హైదరాబాద్,అక్టోబర్25(జై భీమ్ న్యూస్):**

హైదరాబాద్ నార్సింగి పరిధిలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. హైదర్ షాకోట్ చౌరస్తా దగ్గర జరిగిన ఈ ప్రమాదంలో ఒక వ్యక్తి దుర్మరణం చెందాడు. వివరాల్లోకి వెళ్తే, హైదర్ షాకోట్ ప్రాంతానికి చెందిన కృష్ణ అనే వ్యక్తిని గుర్తు తెలియని కారు ఢీకొట్టింది. ఈ సందర్భంగా కృష్ణ కారు చక్రాల కింద నలిగి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ప్రమాదం జరిగిన వెంటనే కారు ఆపకుండా డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ఇక, స్థానికులు ఆ కారును ఆపేందుకు ప్రయత్నించినా, మితిమీరిన వేగంతో డ్రైవర్ తప్పించుకున్నాడు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర కలకలం రేగింది. ఈ ప్రమాదం గురించి సమాచారం అందుకున్న నార్సింగి పోలీసులు వెంటనే అక్కడకు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశారు. ప్రస్తుతం పోలీసులు సీసీ కెమెరా దృశ్యాలను పరిశీలిస్తూ, పారిపోయిన కారును గుర్తించేందుకు విచారణ కొనసాగిస్తున్నారు.

## కర్నూలు ఘటనతో మేల్కొన్న ఆర్‌టిఎ

**ప్రైవేట్ బస్సుల్లో విస్తృత తనిఖీలు**
**లక్షల్లో జరిమానాలు విధింపు**

**అమరావతి,అక్టోబర్25(జై భీమ్ న్యూస్):**

కర్నూలు జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంతో ఆర్టీఏ అధికారులు అప్రమత్తం అయ్యారు.. ఇటు, తెలంగాణ, అటు ఆంధ్రప్రదేశ్.. మరోవైపు బెంగళూరులోనూ ఆర్టీఏ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు.. దీంతో, కాలం చెల్లిన బస్సులను రోడ్డుపైకి రాకుండా ప్రైవేట్ ట్రావెల్స్ యాజమాన్యాలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి.. మరోవైపు.. కర్నూలులో బస్సు ప్రమాదం దృష్ట్యా ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు రవాణా శాఖ అధికారులు.. రవాణాశాఖ కమిషనర్ ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో ప్రైవేట్ వాహనాల్లో విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నారు.. నిబంధనలు ఉల్లంఘించిన ట్రావెల్ బస్సులపై ఈ రోజు ఇప్పటికే 289 కేసులు నమోదు చేశారు.. నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 18 ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేశారు.. విజయవాడలో సాయంత్రం వరకు దాడులు కొనసాగాయి. ఆర్టీఏ అధికారుల తనిఖీలు.. చేసి అగ్నిమాపక పరికరాలు లేని ప్రైవేటు ట్రావెల్స్‌కు భారీగా జరిమానాలు వించారు. ప్రైవేటు ట్రావెల్స్ బస్సులపై ఇప్పటి వరకు 7.08 లక్షల రూపాయల వరకు జరిమానా విధించారు.. అత్యధికంగా ఏలూరులో 55 కేసులు నమోదు కాగా.. 3 ట్రావెల్స్ బస్సులు సీజ్ చేశారు.. తూర్పు గోదావరి జిల్లాలో 17 కేసులు నమోదు కాగా.. 4 బస్సులు సీజ్.. కోనసీమ జిల్లాలో 27, చిత్తూరు జిల్లాలో 22, కర్నూలు జిల్లాలో 12, విశాఖలో 7, నంద్యాలలో 4 కేసులు నమోదు చేశారు అధికారులు.. సరైన ధ్రువపత్రాలు లేని 8 బస్సులు, అత్యవసర ద్వారం లేని 13 బస్సులు,, ÷ర్ పరికరాలు లేని 103 బస్సులు, ప్యాసింజర్ లిస్టు లేని కారణంగా 34 బస్సులు, ఇతర ఉల్లంఘనలపై 127 బస్సులపై కేసులు నమోదయ్యాయి.. ఈ ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని రవాణా శాఖ అధికారులు చెబుతున్నారు.. మరోవైపు.. ఇప్పటికే విజయవాడ నుంచి బెంగళూరు, హైదరాబాద్ వైపు వెళ్లే పలు ప్రైవేట్ ట్రావెల్స్ బుకింగ్స్ రద్దు చేస్తున్నాయి పలు ట్రావెల్స్ సంస్థలు..

## ఆక్రమిత కాశ్మీర్‌లో మానవహక్కుల ఉల్లంఘన

**న్యూఢిల్లీ,అక్టోబర్25(జై భీమ్ న్యూస్):**

ప్రజాస్వామ్యం అనే పదం పాకిస్థాన్ కు ఎప్పటికీ వింతేనని భారత్ దుయ్యబట్టింది. అక్కడ ఏనాడు ఇది కనిపించదన్నారు. అలాగే ఆ దేశం చట్టవిరుద్ధంగా ఆక్రమించిన ప్రాంతాల్లో జరుగుతున్న మానవ హక్కుల ఉల్లంఘనలపై భారత్ ఆందోళన వ్యక్తంచేసింది. వీటిని వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. ఐక్యరాజ్యసమితిలో భారత శాశ్వత ప్రతినిధి పర్వతనేని హరీశ్ మాట్లాడారు. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఆ దేశ సైన్యం ఆక్రమణ, అణచివేత, వనరులను చట్టవిరుద్ధంగా వినియోగించడం వంటి వాటిపై అక్కడి ప్రజలు తిరుగుబాటు చేసిన విషయాన్ని ప్రస్తావించారు. ఆ ప్రాంతంలో జరుగుతున్న తీవ్రమైన మానవహక్కుల ఉల్లంఘనలను అంతం చేయాలని డిమాండ్ చేశారు. జమ్మూకశ్మీర్ భారత్‌లో విడదీయరాని భాగంగా ఉందని, ఎప్పటికీ ఉంటుందని ఆయన ఉద్ఘాటించారు. ఆ ప్రాంత ప్రజలు భారత ప్రజాస్వామ్యానికి అనుగుణంగా వారి ప్రాథమిక హక్కులను వినియోగించు కుంటున్నారని తెలిపారు. ఇది పాక్‌కు ఎప్పటికీ మింగుడుపడని విషయమని ఎద్దేవా చేశారు. ఇక, భారత్ వసుదైవ కుటుంబకం అని అన్నారు.

జై భీమ్
POWER OF PEOPLE
Jai Bheem TV

# నటి దివ్య సురేశ్‌పై హిట్ అండ్ రన్ కేసు..
# బైక్‌ను ఢీకొట్టి పరారీ



కన్నడ నటి, బిగ్‌బాస్ ఫేమ్ దివ్య సురేశ్‌పై బెంగళూరు పోలీసులు హిట్ అండ్ రన్ కేసు నమోదు చేశారు. అర్ధరాత్రి సమయంలో ఆమె ప్రయాణిస్తున్న కారు ఓ బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఓ యువతి తీవ్రంగా గాయపడగా, కారు ఆపకుండానే ఆమె అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. వివరాల్లోకి వెళ్తే.. ఈ నెల 4వ తేదీ అర్ధరాత్రి 1.30 గంటల సమయంలో బెంగళూరులోని బ్యాటరాయనపుర ఎంఎం రోడ్డులో ఈ ఘటన జరిగింది. కిరణ్ అనే యువకుడు తన స్నేహితులైన అనుషా, అనితలతో కలిసి బైక్‌పై ఆసుపత్రికి వెళ్తున్నాడు. మార్గమధ్యంలో కుక్కలు మొరగడంతో భయపడిన కిరణ్ బైక్‌ను కొద్దిగా పక్కకు తిప్పాడు. అదే సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన దివ్య సురేశ్ కారు వారి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ముగ్గురూ కిందపడిపోయారు. అనిత అనే యువతి మోకాలికి ఫ్రాక్చర్ కాగా, కిరణ్, అనుషాలకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే దివ్య సురేశ్ కారు ఆపకుండా అక్కడి నుంచి వెళ్లిపోయారని బాధితులు ఆరోపించారు. దీనిపై ఈ నెల 7న బాధితుడు కిరణ్ బ్యాటరాయనపుర పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు, ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించారు. కారు నంబర్ ఆధారంగా అది నటి దివ్య సురేశ్‌కు చెందినదిగా గుర్తించారు. అనంతరం ఆమెను విచారణకు పిలిచి, కారును స్వాధీనం చేసుకున్నారు. దివ్య సురేశ్ కన్నడ బిగ్‌బాస్ సీజన్-8లో కంటెస్టెంట్‌గా పాల్గొని గుర్తింపు తెచ్చుకున్న విషయం తెలిసిందే.

# ‘దొంగ మొగుడు’ అంటూ ప్రశాంత్ నీల్ భార్య లిఖిత ఫన్నీ పోస్ట్ వైరల్



కన్నడ స్టార్ డైరెక్టర్, ‘కేజీఎఫ్’, ‘సలార్’ చిత్రాల సృష్టికర్త ప్రశాంత్ నీల్ గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. ఆయన సినిమాల్లోని డార్క్ థీమ్, హీరోలతో పాటు పాత్రధారులంతా నలుపు రంగు దుస్తుల్లో కనిపించడం వంటివి ఆయనకంటూ ఒక ప్రత్యేక శైలిని సృష్టించాయి. అయితే, ఎప్పుడూ నలుపు రంగు దుస్తులకే ప్రాధాన్యతనిచ్చే ప్రశాంత్ నీల్, తాజాగా తెల్లటి సంప్రదాయ దుస్తుల్లో కనిపించి అందరినీ ఆశ్చర్యపరిచారు. ఈ మార్పుపై ఆయన భార్య లిఖితా రెడ్డి సోషల్ మీడియాలో పెట్టిన ఓ సరదా పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. ఓ వేడుకలో భాగంగా ప్రశాంత్ నీల్ తెల్లటి దుస్తులు ధరించారు. తన భర్తను అలా చూసి మురిసిపోయిన లిఖితా రెడ్డి, ఆయన ఫొటోను షేర్ చేస్తూ.. “ఫైనల్‌గా నా దొంగ మొగుడు తెల్ల బట్టలు వేశాడు” అంటూ సరదాగా వ్యాఖ్యానించారు. ఈ పోస్ట్ క్షణాల్లో నెట్టింట వైరల్ అయింది. ప్రశాంత్ నీల్‌ను ఎప్పుడూ చూడని కొత్త లుక్‌లో చూసి అభిమానులు కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రశాంత్ నీల్ సినిమాల్లోని లొకేషన్లు సైతం బొగ్గు గనులను తలపించేలా డార్క్ షేడ్‌లో ఉంటాయి. ఈ కారణంగా ఆయనకు నలుపు రంగుపై ఎందుకంత ఇష్టమంటూ సోషల్ మీడియాలో తరచూ చర్చ జరుగుతుంటుంది. బెంగళూరులో పుట్టినా తెలుగు కుటుంబానికి చెందిన వ్యక్తి కావడంతో, ఆయనపై టాలీవుడ్ ప్రభావం ఎక్కువ. ప్రస్తుతం ఆయన యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో ‘డ్రాగన్’ (వర్కింగ్ టైటిల్) అనే భారీ యాక్షన్ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్న విషయం తెలిసిందే.

# ‘బాహుబలి’ రీ రిలీజ్.. సరికొత్త ట్రైలర్ వచ్చేసింది!

ప్రముఖ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి సృష్టించిన దృశ్య కావ్యం ‘బాహుబలి’ మరోసారి వెండితెరపై మాయ చేసేందుకు సిద్ధమైంది. సినిమా విడుదలై పదేళ్లు కావొస్తున్న సందర్భంగా రెండు భాగాలను కలిపి ‘బాహుబలి: ది ఎపిక్’ పేరుతో ఒకే చిత్రంగా ఈ నెల 31న రీ రిలీజ్ చేయనున్నారు. ఈ నేపథ్యంలో చిత్ర బృందం తాజాగా సరికొత్త ట్రైలర్‌ను విడుదల చేసింది. ఇది సినిమాపై అంచనాలను మరింత పెంచుతోంది. ఈసారి కేవలం పాత సినిమాను మళ్లీ ప్రదర్శించడమే కాకుండా, ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు సాంకేతికంగా ఎన్నో మార్పులు చేశారు. అత్యాధునిక ప్రీమియం ఫార్మాట్లయిన ఐమాక్స్, 4డీఎక్స్, డాల్బీ సినిమాలలో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు. రీమాస్టర్ చేసిన పిక్చర్, అద్భుతమైన సౌండ్ క్వాలిటీతో ‘బాహుబలి’ ప్రపంచాన్ని మునుపెన్నడూ చూడని విధంగా బిగ్ స్క్రీన్‌పై ఆస్వాదించే అవకాశం కలగనుంది. రెండు భాగాలను కలిపి రూపొందించిన ఈ సింగిల్ వెర్షన్ నిడివి 3 గంటల 44 నిమిషాలుగా ఖరారు చేశారు. ఇప్పటికే ఈ వెర్షన్ సెన్సార్ కార్యక్రమాలను కూడా పూర్తి చేసుకుంది. ఒక దశాబ్దం తర్వాత తమ అభిమాన సినిమాను ఐమాక్స్ వంటి ఆధునిక సాంకేతిక ఫార్మాట్‌లో చూసేందుకు సినీ ప్రియులు, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.






# ది గర్ల్ ఫ్రెండ్.. అందరికీ కనెక్ట్ అయ్యే కథ

రష్మిక ప్రధాన పాత్రలో తెరకెక్కుతున్న చిత్రం ’ది గర్ల్‌ఫ్రెండ్’ రాహుల్ రవీంద్రన్ దర్శకత్వం వహిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలు. అల్లు అరవింద్ సమర్పకులు. ఇందులో రష్మికకు జోడీగా దీక్షిత్‌శెట్టి నటిస్తున్నారు. నవంబర్ 7న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత ధీరజ్ మాట్లాడుతూ.. రష్మిక ఈ సినిమాపై ఎంతో నమ్మకంగా ఉన్నారని.. విడుదలయ్యాక రెమ్యూనరేషన్ ఇవ్వాలని కోరినట్లు తెలిపారు. ఇటీవల జరిగిన కర్నూలు బస్సు ప్రమాదం తనను తీవ్రంగా కలచివేసిందని రష్మిక విచారం వ్యక్తం చేశారు. జాగ్రత్తగా ఉండండి అని అందరూ చెబుతారని.. కానీ, అలాంటి పరిస్థితుల్లో మన చేతిలో ఏమీ ఉండదన్నారు. ఇక సినిమా గురించి మాట్లాడుతూ ఇది ప్రేమకథే కానీ.. ఇప్పటివరకూ ఇలాంటి కథను ఎవరూ తెరకెక్కించలేదన్నారు. చాలా సున్నితమైన కథతో దీన్ని రూపొందించారు. ఈ సినిమా కచ్చితంగా అందరికీ కనెక్ట్ అవుతుంది. నాకు బాక్సాఫీసు నంబర్లు, సక్సెస్ తెలియవు.. ఆడియన్స్‌కు మంచి కథ చెప్పాలని మాత్రమే ఆలోచిస్తాను అని చెప్పారు. రిలేషన్‌లో ఉన్నవారు ఎవరైనా ఈ సినిమాకు కనెక్ట్ అవుతారు. నిజజీవితాలకు దగ్గరగా ఉంటుందీ చిత్రం. నా టీమ్ సపోర్ట్ వల్లే ఈ సినిమాను రూపొందించ గలిగాను. ట్రెండ్‌లో ఉన్న అంశాలతోనే సినిమాలు తెరకెక్కించాలి అనే ఆలోచనను పక్కనపెట్టి ఒక మంచి కథతో మీ ముందుకు వచ్చాం. ప్రేక్షకుల సపోర్ట్ కావాలి. దీక్షిత్, రష్మిక గురించి చాలా చెప్పాలి. ఏ దర్శకులకైనా ఇలాంటి నటీనటులు దొరకడం అదృష్టం. వారి పాత్రలకు జీవం పోశారు. ఈ ఇద్దరూ ఇరగదీశారు. 13 ఏళ్ల నుంచి ఈ కథ గురించి ఆలోచిస్తున్నాను. నేను హాస్టల్‌లో ఉన్నప్పుడు జరిగిన ఓ చిన్న సంఘటన ఈ సినిమాకు పునాది. 5 ఏళ్ల క్రితం దాన్ని స్క్రీన్‌ప్లేగా రాసుకున్నాను. అది ఇన్ని రోజులకు మీ ముందుకు వచ్చిందని రాహుల్ రవీంద్రన్ అన్నారు. దీక్షిత్‌శెట్టి, రష్మిక అద్భుతంగా నటించారు. కచ్చితంగా ఈ చిత్రానికి అవార్డు వస్తుంది. రష్మిక అనడం కంటే ఇండియన్ క్రష్మిక అనాలేమో. ఈ సినిమాకు ప్రేయసితో వెళ్లే అబ్బాయిలు జాగ్రత్తగా ఉండాలి. ÷-లక్లైమాక్స్ అయ్యాక ఆ అమ్మాయి మిమ్మల్ని హగ్ చేసుకుంటే మీరు మంచి బాయ్‌ఫ్రెండ్.. సైలెంట్‌గా వెళ్లిపోతే మాత్రం కొట్టడం ఖాయం అని బన్నీ వాసు సరదాగా చెప్పారు.

# నమ్మించి మోసం.. బాలీవుడ్ నటులపై యూపీలో చీటింగ్ కేసు

ప్రముఖ బాలీవుడ్ నటులు శ్రేయస్ తల్పడే, అలోక్ నాథ్ చిక్కుల్లో పడ్డారు. ఉత్తరప్రదేశ్‌లో వెలుగు చూసిన ఒక భారీ పెట్టుబడి మోసం కేసులో వీరిద్దరితో పాటు మరో 22 మందిపై పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. లోని అర్బన్ మల్టీ-స్టేట్ క్రెడిట్ అండ్ థ్రిఫ్ట్ కో-ఆపరేటివ్ సొసైటీ పేరుతో జరిగిన ఈ మోసంలో నటులు బ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరించారు. భాగ్‌పత్‌కు చెందిన బబ్లీ అనే వ్యక్తి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ సొసైటీ ఏజెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో పర్యటించి, తాము సేకరించే డిపాజిట్లపై భారీ లాభాలు వస్తాయని, పెట్టిన డబ్బును రెట్టింపు చేసి ఇస్తామని ప్రజలను నమ్మించారు. శ్రేయస్ తల్పడే, అలోక్ నాథ్ వంటి ప్రముఖ నటులు ఈ సంస్థకు ప్రచారం చేస్తుండటంతో చాలామంది వీరి మాటలు నమ్మి లక్షల్లో పెట్టుబడులు పెట్టారు. ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో సుమారు 500 మంది నుంచి రూ.5 కోట్లకు పైగా వసూలు చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. అయితే, 2024 నవంబర్‌లో ఈ సొసైటీ తమ పేమెంట్ గేట్‌వేను అకస్మాత్తుగా నిలిపివేయడంతో పెట్టుబడిదారుల్లో ఆందోళన మొదలైంది. గడువు ముగిసినా డబ్బులు తిరిగి చెల్లించకపోవడంతో మోసపోయామని గ్రహించిన బాధితులు పోలీసులను ఆశ్రయించారు. ఈ కేసులో ఇప్పటికే పలు కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ ఏడాది జులైలో సుప్రీంకోర్టు శ్రేయస్ తల్పడేకు అరెస్ట్ నుంచి తాత్కాలికంగా మినహాయింపునిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. అంతకుముందే, 2025 మార్చి 3న సెంట్రల్ రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్ ఈ సంస్థ కార్యకలాపాలను పూర్తిగా నిలిపివేసి, దానిని మూసివేయాలని (లిక్విడేట్) ఆదేశించింది. 2023 ఆగస్టులోనే సంస్థకు షోకాజ్ నోటీసులు జారీ చేసినా, వారి నుంచి సరైన స్పందన రాలేదని అధికారులు తెలిపారు. తాజా ఎఫ్ఐఆర్‌లో నటులతో పాటు హరియాణా, ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, లక్నో, ముంబైకి చెందిన పలువురు సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు, రీజనల్ మేనేజర్లు, మార్కెటింగ్ ఏజెంట్ల పేర్లను కూడా చేర్చారు. ప్రస్తుతం ఈ కేసుపై దర్యాప్తు కొనసాగుతోంది. బ్రాండ్ అంబాసడర్లుగా ఉన్న కారణంగానే ఈ కేసులో నటుల పేర్లు చేర్చినట్లు తెలుస్తోంది.

